ఆంధ్రభూమి వివిధ వార్షికోత్సవ సంచిక

ఆదివారం 12-4-64

స్వీయచరిత్ర తనుడి కొన్ని ఘట్టాలు

గడచిన రోజులు

(గతవారం తరువాయి)

(5)

ప్రతివాదం చేసే అప్పటి కమ్యూనిస్టులలో కట్టయ్య అని ఒక మిత్రుడు వుండేవాడు, ప్రస్తుతం ఆయన గుంటూరు జిల్లాలో స్కూలు మాస్టరీ చేస్తున్నట్టు తెలిసింది. నిజానికాయన అమాయకుడు, నిష్కల్మషుడు. అటువంటివాళ్లకు ఒక మొండివాదం తలకెక్కితే మరి పరిలించుకోలేరు. అయితే మొండివాదం అనేది చివరకు వాదించే వారికే చెరుపు చేస్తుందిగాని విన్నవాళ్లకు కాదుగదా!

జైలు జీవితం తర్వాత పన్నెండు సంవత్సరాలకు ఒకసారి మంగళగిరి రిజిస్ట్రేషనుకు వెళ్ళాను. మా సోదరుడు [illegible] పనిచేస్తున్న క్లర్కులలో [illegible] అప్పుడు మా కట్టయ్య లాగే [illegible] దగ్గరగా వెళ్ళి "ఏమండీ [illegible] ఏమయినా అవుతాడా?" అన్నాను. "[illegible] అన్నాడు. పరస్పరం పరిచయం [illegible]ము. కట్టయ్య కులాసాగా [illegible]" మాత్రమే చూసుకుంటూ [illegible] పనిచేస్తున్నాడని, రాజకీయాలకు [illegible] స్వస్తి చెప్పాడని తెలుసుకున్నాను. [illegible] విధంగా రాజకీయాలనుండి [illegible] నెమ్మదిగా తప్పుకున్న వ్యక్తులు- [illegible] చాలమంది వున్నారు. అప్పటి [illegible] కాంగ్రెసు సోషలిస్టు పార్టీ అధ్యక్షుడైన అచ్యుత పట్టవర్ధన్ [illegible] అదిలేని వ్యవస్థ [illegible] సోషలిస్టు పార్టీలో ముఖ్య స్థానంలో వుండేవారు. ఆ తర్వాత ఆయన చాలాకాలం రాజకీయ రంగం నుండి వైదొలిగి వ్యాపార సంస్థల్లో పనిచేసి మళ్ళీ యిటీవల రాజకీయాలలోకి వచ్చారు.

1942 రోజుల్లో అప్పటి యువతరాన్ని ఆకర్షించి పుత్తేజపరచిన వాళ్ళల్లో అగ్రేసరులు జయప్రకాశ్ నారాయణ్, అచ్యుత పట్టవర్ధన్, యం. ఆర్. మసానీ, శ్రీమతి అరుణా ఆసఫాలీ. ఆనాటి "అండర్ గ్రౌండు" పుద్యమ దినాలలో ఒకసారి అచ్యుత పట్టవర్ధన్ మా యింటికి వచ్చారు. మిత్రులతో రహస్య సమావేశం జరిపారు. అరుణా ఆసఫాలీని బచ్చు జగన్నాథదాసు గారింటో కలుసుకున్నాను. జయప్రకాశ్ నారాయణ్‌ను నేను మొదటిసారిగా చూచినది 1938, 1939, ప్రాంతంలో; ఒక పార్టీ సమావేశంలో కలుసుకున్నాను. అప్పట్లో కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ అనేది కాంగ్రెస్‌లో అంతర్గత భాగంగా వుండేది. కమ్యూనిస్టులు అందులోకి సోషలిస్టు బురఖా వాటున ప్రవేశించి పార్టీ లోపలే రహస్యంగా తమ కార్యకలాపాలు పేరుగా కొనసాగించేవారు. మా విద్యార్థి బృందానికి మాత్రం ఈ సూక్ష్మ విభేదాలు తెలియక అందరూ ఒక్కలాగే కనిపించేవారు.

మద్రాసులో కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ ఆఫీసు బ్రాడ్వేలో వుండేది. అందులో యస్. వి. ఘాటే, పి. రామమూర్తి మొదలైన కమ్యూనిస్టులు పనిచేస్తూ వుండేవారు వాళ్ళిద్దరూ కమ్యూనిస్టులని పి. యస్. పి. కార్యవర్గానికి తెలుసు. పి యస్.పి లో కూడా ఎక్కువమంది మార్క్సిస్టు-లెనినిస్టు సిద్ధాంతాలను వల్లె వేసినవారు వుండేవారు. అందువల్ల వాళ్లు [illegible] టాడే భాషకు రామమూర్తి వంటి [illegible]మ్యూనిస్టుల భాషకు తేడా ఏమిటో మాబోంట్లకు తెలిసేదికాదు.

పార్టీని సంఘటితంచేసి అదుపులో పెట్టడానికి ఒక సమావేశం ఏర్పాటయింది. దానికి జయప్రకాశ్ వోజరియ్యారు మేమంతా కలిసి సుమారు ఏభై మందిమి ఉంటాము. నేనూ, శ్రీనివాసరావు (ఇప్పుడాయన స్వర్గీయుడు). ఎ. యస్. కె. అయ్యంగారు, దర్శి చెంచయ్య సుభద్రమ్మ దంపతులు, మొదలైన వాళ్ళం కూర్చున్నాము. జయప్రకాశ్ మాత్రం గంభీరంగా పళ్ళు బిగించుకుకూర్చున్నాడు. ప్రసంగాన్ని మట్టుకు [illegible]పంగా ప్రారంభించాడు. మద్రాసు [illegible]యస్ పి. లో చాలామంది కమ్యూ[illegible]లు చొరబడ్డట్టు తనకు తెలిసిం[illegible]న్నారు. ఆ మాటకొస్తే పార్టీ అంతా కమ్యూనిస్టుల చేతుల్లోనే వుందని తనకు రిపోర్టులు వచ్చాయన్నారు. "ఇది ఎంతవరకు నిజం?" అని గట్టిగా ప్రశ్నించారు. అది నిజంకాదని నచ్చచెప్పడానికి శ్రీనివాసరావు ప్రయత్నించాడు. జయప్రకాశ్ నమ్మలేదు. కొంత వాగ్వివాదం జరిగింది. మధ్యలో దర్శి చెంచయ్యగారు లేచి "కమ్యూనిస్టులకూ, సోషలిస్టులకూ తేడా ఏమిటి? వాళ్లు కలసి ఎందుకు పని చెయ్యకూడదు?" అని అమాయకంగా ప్రశ్నించారు. ఆ ప్రశ్న విన్న జయప్రకాశ్ ఛర్రునలేచి "కమ్యూనిస్టులకూ సోషలిస్టులకూ తేడా తెలియని మీరు ఈ ఆంతరంగిక సమావేశాలకి ఎందుకొచ్చారు? ఇలాంటి వాళ్ళకు ఇక్కడ స్థానంలేదు" అని గద్దించేసరికి చెంచయ్యగారు కిక్కురు మనకుండా కూర్చున్నారు. అటు తర్వాత కాలంలో చెంచయ్య గారికి ఈ తేడా బాగా తెలిసివచ్చివుండాలి. క్రమంగా ఆయన కమ్యూనిస్టులకు దూరంగా వుంటూ వచ్చారు. ఇంతకూ చెప్పవచ్చిందేమంటే ఆ సమావేశంలోనే జయప్రకాశ్‌ను మొదటిసారి చూసాను.

ఇక్కడ దర్శి చెంచయ్యగారి గురించి కొంత చెప్పడం అవసరము. చెంచయ్య, సుభద్రమ్మ దంపతుల గురించి కొద్దో గొప్పో తెలియనివారు వుండరు. ఇద్దరూ సంఘ సంస్కర్తలు ఆదర్శవాదులు. సహృదయులు. ఈ శతాబ్దపు మొదట పాదంలో ఆయన అమెరికాలో వుండి అక్కడ "గదరు" పార్టీలో చేరి ఇండియా స్వాతంత్ర్యం కోసం చాలా కృషిచేశారు. గదరుపార్టీ అనేది భారతీయ విప్లవవాదుల సంఘము. స్వదేశానికి వచ్చిన తరువాత సంఘసంస్కరణ రోపం తమ శక్తిసామర్థ్యాలను వినియోగించారు. నేను చెపుతున్న సమయం నాటికి కాంగ్రెస్ సోషలిస్టు పార్టీలో క్రియాత్మక కృషిచేస్తుండే వారు. అటు తర్వాత కమ్యూనిస్టులతో కూడా పరిచయంకలిగి 'అండర్ గ్రౌండ్'లోవున్న విప్లవకారులకు ఆశ్రయంయిచ్చి తోడ్పడే వారు. అందుకే ఆనాటి సమావేశంలో జయప్రకాశ్‌ను అంత అమాయకంగా ప్రశ్నించారు.

1942 వుద్యమానికి సారథ్యం వహించినది కాంగ్రెసు సోషలిస్టుపార్టీ ప్రముఖులవడానికి వీలేహం లేదు. అండర్ గ్రౌండ్‌లోవుండి వీరవారివలె విజృంభించిన అరుణా అసఫాలీ, అచ్యుత పట్టవర్ధన్, బ్రిటిషువారి జైలునుంచి తప్పించుకు పారిపోయిన జయప్రకాశ్-ఆనాటి ప్రతియువకుడికీ ఆదర్శమూర్తులుగా కనపడేవారు. ఉద్యమం నడవవలసిన పద్ధతులను వివరిస్తూ ఆదేశాలను జైలులోవున్నప్పుడే జయప్రకాశ్ రహస్య ఉత్తరాలద్వారా బయటికి పంపేవారు. వాటిని తరువాత బ్రిటిషు అధికారులు పట్టుకోగలిగారు. అంతేగాక విధ్వంసక చర్యలకు ప్రోద్బలకారకులు కాంగ్రెసు నాయకులేనని రిపోర్టు ప్రకటించారు. అప్పుడు కాంగ్రెసు సెక్రటరీగా వున్న కళావెంకట్రావుగారి రహస్య సర్క్యులరు బ్రిటిషువారికి ఒక ముఖ్యమైన పత్రంగా వుపకరించింది.

ఈ సంగతి తెలిసిన గాంధీజీ ఇందులోని నిజానిజాలను విచారణచెయ్యడానికి ప్రయత్నించారు. అయితే ప్రజల ఆగ్రహానికి ముఖ్య కారకులు బ్రిటిషువారేనని, నాయకులందరినీ మూకవుమ్మడిగా నిర్బంధించడంవలన ప్రజలు రెచ్చిపోయారని కొందరు అగ్రకాంగ్రెసు నాయకులే బాహాటంగా అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ఈ ఉద్యమానికి గాంధీజీ ఆమోదం లేదని బయటవున్న రాజాజీ ఎంతగోలపెట్టినా ఎవ్వరూ ఖాతరుచెయ్యలేదు.

* * *

క్వారంటైనులో మొదటి రోజులు

పై శాఖాచంక్రమణం తర్వాత మళ్ళీ జైలుజీవితం దగ్గరకు వచ్చాము. వెల్లూరు క్వారంటైనులో 150 మంది వుండేవాళ్ళము. ఇద్దరిద్దరికి ఒక గది. "రూమ్‌మేట్సు"ను మేమే ఎన్నుకునేవాళ్ళము. కాలూనేనూ ఒక గదిలోచేరాము. మంచాలు వున్నట్లు గుర్తులేదు. పీచుపరుపులు మాత్రం వుండేవి. వాటిమీద మా పరుపులు వేసుకు పడుకునేవాళ్ళము గదులకు కటకటాలు తలుపులు వుండేవి. మొదట్లో కాళాలు వేసేవారుకాదు, కాని జయప్రకాశ్ జైలునుండి తప్పించుకుపోయినతర్వాత కొంతకాలంపాటు సాయింత్రాలు కాళాలు వేసేవారు. అటు తర్వాత మళ్ళీ యథాస్థితి.

రాత్రిళ్లు ఆరుబయట మంచాలు వేసుకు పడుకునేవాళ్ళము దోమతెరలు కట్టుకుని మరీను. వెల్లూరు శీతోష్ణస్థితి కూడ పొడిపొడిగా బాగానే వుండేది

ఇక భోజనాల సంగతి: మా వంటలు మేమే చేసుకోవాలి. మొదట్లో శాకాహారులు, మాంసాహారులు రెండుజట్లుగా విడిపోయారు. శాకాహారుల్లో మళ్ళీ కన్నడిగులు వేరే వంట చేసుకునేవారు. తమిళులూ తెలుగువారూకలిసి ఒకే 'మెస్సు'లో వంట చేసుకునే వాళ్ళము. కావలసిన కూరగాయలూ బియ్యము ఇతర పదార్థాలు జాబితా వ్రాసియిస్తే జైలు అధికార్లు సరఫరా చేసేవారు

డెటినియ్యాలలో "ఏ"క్లాసు, "బి"క్లాసు అని రెండు విభజనలుండేవి. అందరి అలవెన్సులూకలబోసి మనిషికిఎంతవస్తుందో లెక్కవేసేవాళ్ళము. అందులోంచి తలకొక పావలాలెక్క ఆరణాలు స్వంతఖర్చులకు తీసేసేవాళ్ళము. తక్కినది భోజన ఖర్చులు. ఆ చిల్లరడబ్బులతో ఎవరికి కావలసిన వస్తువులు వాళ్లు తెప్పించుకోవచ్చు. ఉదాహరణకు-సిగరెట్లు బీడీలు వగైరా. చాలా మందికి యింటి వద్దనుండి ఏపాటి సహాయమూ లభించేదికాదు. అంచేత ఈ ఏర్పాటు చేసుకున్నాము. చిల్లరి ఖర్చులు లేని వాళ్లు ఆ డబ్బు ఆదాచేసి ఏవేవో సామాన్లు కొనుక్కునేవాళ్లు. కొంత మంది బిందెలూ, చెంబులూ తెప్పించుకున్నారు కూరలూ, పచ్చళ్ళూ అన్నీ మాకు కావలసినవిధంగా చేసుకోవచ్చు.పాలూ పెరుగూకూడ ఆ డబ్బుకు లోబడి మాకుకావలసినన్ని సరఫరాచేసేవాళ్ళు. కొంత మంది ఏకులు తెప్పించుకుని రాట్నాం పడికేవాళ్ళు. జైలులోపొద్దు పోవడానికి రాట్నం మంచి సాధనం. మా సవుడు తన చేతితో తాను ఏదైనా సృష్టించగలిగితే ఎంతో ఆనందాన్నిపొందుతాడు. ఖాసానుబ్బారావు గారు రాట్నం దగ్గరకూర్చుంటే ఏడెనిమిదిగంటలు నిర్విరామంగా పడికేవారు. సాయంత్రం అయేటప్పటికి వడికిన కదుళ్ళన్నీ ఆసుపోని కండెకట్టిజాగ్రత్తగా దాచేవారు. ఖాసా తనవద్దేరోజు చూచుకోవడమే కాని ఎక్కువ మందితో కలిసేవారు కారు.

ఉదయం కాఫీ టిఫిను, పన్నెండు గంటలకు భోజనం, మధ్యాహ్నం 3-4 గంటలకు మళ్ళీ టిఫిను-ఇవన్నీవుండేవి. మధ్యాహ్నం టిఫెన్లో కారం, స్వీటు రెండూ వుండేవి. కాఫీ, పాలూ. టీ-యిలా ఎవరికి కావలసింది వాళ్ళు సేవించేవాళ్లు. ఊరు తెల్లారగానే కాఫీ కావలసిన వాళ్ళకు ఆక్రికం రాత్రే పాలు జాగ్రత్తపెట్టి తెల్లవారగముసుపే కాఫీ తయారుచేసియిచ్చేవారు మళ్ళీఅందరూ కాజా పాల కాఫీ తాగేప్పుడు రెండోసారి తాగేవాళ్ళము. రాత్రి భోజనం చేయనివారికి ఆ ఖరీదుకుతగ్గ పాలు

(మిగతా 4వ పేజీలో)

ఊపిరి పీల్చే భూగోళం

మనం నివసించే ఈ భూమి యొక్క పై తెరడు నిరంతరం మారుతూనే వుంటుంది. అయితే ఆ మార్పు జరుగుతున్నట్టు మనకు కనబడదు. సముద్రం లాగనే భూమి కూడ సూర్య చంద్రుల ఆకర్షణ శక్తివల్ల నిరంతరం చలించుచూ వుంటుంది. మాస్కో నగరం వున్న అక్షాంశ రేఖలో భూమిపై తెరెడు 30 సెంటీమీటర్ల ఎత్తు పొంగుతూ తగ్గుతూ వుంటుంది. ఇది రోజుకు రెండు సార్లు జరుగుతూ వుంటుంది. అదేగాకుండా అసమమైన సూర్య పేడిమి వల్లకూడా భూమిలో పైకి క్రిందకి పెరగడం సంభవిస్తూ వుంటుంది. అలాగే వేసవికాలపు వేడికి భూమిపై తెరడు ఉబ్బుతూ శీతాకాలం చలికి ముడుచుకుంటూ వుంటుంది. ఈ తేడాలు కొన్ని సెంటీమీటర్లు వుంటాయి.

పైనచెప్పినవేగాక భూమి తెరడుకు ఇతర చలనాలుకూడా వున్నాయి. వాటిని సెకులానిక్ మార్పులంటారు. దానిమూలంగా విశాల భూభాగాలు పైకిలేస్తూ, క్రిందికి క్రుంగుతూ, జరుగుతూ వుంటాయి. భూగర్భశాస్త్ర చరిత్రలో ఇవి చాలా ముఖ్యపాత్రను వహించాయి. వాటి ఫలితంగానే పెద్ద పెద్ద పర్వతాలు, మిట్టపల్లాలు ఏర్పడ్డాయి. ఇప్పుడుకూడ ఏర్పడుతున్నాయి.

భూమి తెరడుపైకి పొంగడం, క్రిందికి క్రుంగడం అనేవి చాలా మెల్లిగా జరుగుతాయి. మనకు తెలియకుండానే జరుగుతాయి. కోన్ని శతాబ్దాలు, సహస్రాబ్దాలు గడిస్తేనే గాని అవి మనకు కనిపించవు. నల్ల సముద్ర తీరంలో మునిగిపోయిన నగరాలు కనిపించాయి.

ఆతర ప్రాంతం మెల్లిమెల్లిగా క్రుంగిపోవడంవల్ల అది సంభవించింది. ఆ క్రుంగడమనేది కోచిన్ పల్లపు ప్రాంతాల్లో సాలుకి 2 సెంటీ మీటర్ల చొప్పున జరిగిందని అంచనా.

దీనికి భిన్నంగా ఉత్తర ఆఫ్రికాతీరం పైకి లేస్తోంది. టూనిస్‌కి, జెజెర్టాకి మధ్య మూడు వేల సంవత్సరాల క్రితం ఒడరేవుగా వుండిన ఉటికా అనే పట్టణశిథిలాలున్నాయి. ఇప్పటది సముద్రానికి 12 కిలో మీటర్ల దూరంలోవుంది.

భూమిని కొలిచెందుకు ఖచ్చితమైన పద్ధతులుంటే ఈ మార్పుల గమన వేగం ఎంతో కొలవవచ్చు. సోవియట్ యూనియన్‌లో భూభాగపు ఎత్తులు 20 ఏళ్ళలో రెండు మూడు సార్లు కొలవడం జరుగుతోంది. ఫిన్లాండ్ సముద్రంనుంచి మాస్కో వరకూ వున్న భూభాగం 1920-40 ల మధ్య కాలంలో 80 మిల్లీమీటర్లు క్రిందికిదిగినట్టు కనిపించింది. అంటే అక్కడి భూమి సాలుకి 2-4 మిల్లీమీటర్లు చొప్పున దిగుతోందన్న మాట. సాస్కో-లేనిన్ గ్రాడ్ నగరాల మధ్య భాగం, నీవర్ నదీ ప్రాంతం,

(మిగతా 5వ పేజీలో)

"గానుగెద్దు"

పద్మనాభం తెలివైన మనస్సుతో భారమైన అడుగులు వేస్తున్నాడు. సాయంకాలపు నీడలు పొడుగుగా సాగుతున్నాయి. పద్మనాభపు బెబుళ్లోని పద్దుకూడా భారంగావుంది ఆనాడు. నెలకోరోజు అశాగ్యం కలుగుతుంది. పూర్ణమనాటి చంద్రుడిలా నిండుగావున్న పద్దుకి పక్షంరోజులు తిరిగి వచ్చే సరికి పూర్తి అమావాస్య

కథానిక

అప్పుడప్పుడు పక్షంరోజుల మధ్యలోనే గ్రహణంపట్టి అదృశ్యం కావడానికి కూడా కద్దు.

"జేబులో డబ్బు యిలాగే ఉండిపోయి కేలండర్లో ఒకనెల ముందుకు జరిగిపోతే ఎంత బాగుంటుంది?" అనుకున్నాడు పద్మనాభం ఆ అనందరృవుఅలోచనకి తనలో తను నవ్వుకున్నాడు. మానవులందరూ కలిసి ప్రయత్నించినా కాలాన్ని ఒక క్షణం ముందుకుగానీ, వెనక్కిగానీ, నెట్టలేరు. గడచిపోయిన గతాన్ని. రాబోయే భవిష్యత్తునీ వర్తమానంలోకి తీసుకు రావడం ఎవరి తరం? అదేసాధ్యమైతే మానవచరిత్ర మారిపోయుండేది.

ఆలోచిస్తూ నడుస్తున్న పద్మనాభం కొటవ్రేలు చుర్రుమంది. ఆగి దిగువకు చూసాడు. చెప్పు ఉంగటం తెగిపోయింది. రోడ్డుమధ్యపైకి కిపోడుచుకు వచ్చిన సూదిరాయి పద్మనాభంరక్తాన్ని రుచి చూసింది. జాసే రాణక్యుడైతే రాతిముక్కను పిండిచేసి పోడేవాడు. పక్కకు తప్పుకొని ముందుకు నడిచాడు అతని తప్పులకు నిజమైన ఆకారం సంతరించి నాలుగేళ్లు అయింది. వాటికున్న అయిదేళ్ళ వయస్సులోనూ అపెన్సు అవసరాలెత్తేయో పద్మనాభానికి జ్ఞాపకంలేదు. దాదాపు విష్ణుపరమాత్ముడు ఎత్తినన్ని అవతారాలు ఎత్తి వుండవచ్చు కనీసం. ప్రతి చెలాఖరునా అవిమూలపారేసి కొత్తవి కొంటామను

ఎస్.వి. సత్యనారాయణ మూర్తి

కుంటూనే మళ్ళీ ఎప్పటికప్పుడు వాయిదా వేస్తున్నాడు. చివరికి విసుగొచ్చి వచ్చే జన్మకు వాయిదా వేస్తాడేమో?

ఇంటియజమానీ, భాజాకొట్టు చావుకారు దారిలోనే నమస్కారజాబితాలతో అడ్డుపడి తమకు రావలసినది నయాపైసలతోసహా వసూలు చేసుకుపోయారు. జేబులో బరువు సగం తగ్గిపోయింది

(మిగతా 6వ పేజీలో)

రూపకం

మెల్కొన్న మానవత్వం

(బాక్ గ్రౌండ్‌లో స్లాట్ ఫారంధ్వని టీ. కాఫీ పాన్. బీడా అరుపులు గార్డు విజిల్ యివ్వగానే రైలు పెద్దగా కూతేసి బయలు దేరుతుంది, రైల్లో....)

మోహన్:- మళ్లీ అదృష్టంమనకి సహాయంచేసింది మోహినీ.

మోహిని:- కాదుమోహన్. మన తెలివే మనకి సహాయపడింది.

మోహన్:- రెండూ ఒకటేలే. ఈ సారి నువ్వుమాత్రం బ్రహ్మాండంగా నటించేశావు.

మోహిని:- (నవ్వి) పాపం అక్కడ పోలీసులు మనకోసం బాగాశాదభలూ పడుతూంటారు. మనం పోయిగా ఫస్ట్ క్లాసులో ప్రయాణం చేస్తున్నాం.

మోహన్:- అబ్బ ఏమినటన! ఆ డాక్టరును, సేఠ్‌ను పెళ్లాన్ని చేసి పారేశావు. తల్చుకుంటే నాకు భలే నవ్వొస్తోంది. పాపం ఆ సేఠ్‌కి ఈ విషయం తెలిస్తే ఏమవుతుందంటావు?

మోహిని:- పోజు ఘాటోకి పనికొచ్చే

హిందీమూలం:-

వినోద్ రస్తోగీ

ట్టవుతుంది. ముప్పైవేలంటే మాటలా మరి!

మోహన్:- ముప్పైవేలలో మనకి పదిహేనువేలేగా వచ్చింది.

మోహిని:-చచ్చినోడి పెళ్లికివచ్చిందే చాలంటారు. దొంగసొమ్ముకు సగం కంటె ఎక్కువ వెదజిస్తాడు? అయినా పదిహేనువేలు తక్కువా?

మోహన్:-పేపర్లలో మొదటి పేజీలోనే వేశారు ఈ వార్త చూశావా?

మోహిని:-నన్ను బాగా తిడుతూ రాశారా?

మోహన్:-నిన్ను 'మొదట రహస్య సుందరి' అని రాసేవారు ఇప్పుడు 'డెవిల్స్‌డాటర్' అని రాస్తున్నారు.

మోహిని:- (నవ్వుతూ) 'డెవిల్స్ డాటర్' దయ్యపుబిడ్డ....భలే పేరు.

మోహన్:-ఏం రాశారో విను. రహస్య సుందరి మరోవేట. కామ్పూర్‌లో బాగా డబ్బున్న సేఠ్ ఒకడు డ్రమెటిక్‌గా మోసగింపబడ్డాడు.

మోహిని:-ఈసారి వేటీడ్రమెటిక్‌గా వుంది. అవలీ ఉపాయం ఎలా తట్టిందో తెలుసా? ఒకసారి బాన్నగారింట్లో ఇంగ్లీషు పిక్చర్ కెళ్లాం. ఆ సినిమాలో హీరోయిన్ ఇట్టాగే ఒక సేఠ్‌ను మోసం చేసింది.

మోహన్:- (ఆశ్చర్యంతో) నిజం! సినిమాల్లోకూడా మనకి పనికొచ్చే ఉపాయాలుంటయ్యా?

మోహిని:-ఇదివరకు ఇంగ్లీషు సినిమాల్లోనే వుండేవి ఇప్పుడు మన సినిమాల్లోకూడా ఈ పద్ధతులు ప్రవేశపెడ్తున్నారు.

మోహన్:- అయితే అటువంటి సినిమాలు తప్పకుండా చూడాలి. (దగ్గి) తరవాతేం రాశారోడోవిను.(చదువుతూ) లక్నోలో పోయినవారం ఒక సుందరి చేతిలో ఒక సేఠ్ ఎలామోసపోయాడో మీరు చదివారు. బహుశా ఆ సుందరే కాన్పూర్ చేరిందేమో! ఆమె కాన్పూర్‌లో ఒక నగల వర్తకుడిని గొప్ప డ్రమెటిక్‌గా మోసం చేసిందని వార్త. మొట్టమొదట ఆమె కాన్పూర్‌లోని ఒక ప్రసిద్ధిచెందిన డాక్టరు దగ్గరికెళ్ళి నగల వర్తకుడి భార్యగా పరిచయం చేసుకుందట. తన భర్తకు మానసిక రోగమని, ఎప్పుడూ డబ్బు తెమ్మంటాడని చెప్పిందట. డాక్టరు సహానుభూతికలిగి తప్పక వైద్యం చేస్తానని ధైర్యం చెప్పాడట. అక్కడనుంచి డాక్టరు కారుమీద సేఠ్‌నగల పాపుకు వెళ్ళి డాక్టరు భార్యగా పరిచయంచేసుకుందట. సుమారు ముప్పైవేల రూపాయల నగలు తీసుకుని గుమాస్తాను తనతో పంపమని చెప్పిందట. సేఠ్ బిల్లురాసి గుమాస్తాను వెంట పంపాడు. డాక్టరుగారితో మాట్లాడాను. ఆయనను డాక్టరుగారి దగ్గరకి తీసుకెళ్లుచేను ఇప్పుడే వస్తా' నని డ్రైవరుతో జిప్సీ కారులో కారు దిగిపోయింది. డ్రైవరు గుమాస్తాను డాక్టరు దగ్గరికి కెళ్ళాడు.....

మోహిని:- చాలు. అయిందేదో అయింది.ఇకముందు ప్రోగ్రాంచూడాలి.

మోహన్:- ప్రోగ్రాం నాగపూర్ చేరాకవెయ్యాలి. అక్కడకూడా ఎవరైనా డబ్బుమూటకట్టిన, కళ్ళున్న గుడ్డివాడు దొరక్కపోడు.

మోహిని:- కళ్ళుండి గుడ్డివాడుకాకపోయినా ఫరవాలేదుకాని డబ్బుమూటకట్టిన మూర్ఖుడైతే చాలు.

మోహన్:- గొప్పవాళ్ళుగా చలామణి అయ్యేవాళ్ళక్కూడా టోపీ వెయ్యటం నీకు అలవైపోయింది. మనిద్దరం ఇట్టాగే కలిసినిచేస్తేపైలటులు సంపాదించటం ఎంతో కాలం పట్టదు.

మోహిని:- అవును. అప్పుడు మనం కూడా మనుషుల్లాగ బతకొచ్చు. ముద్ద ముద్దకీ ముఖాలు చూడక్కర్లేదు. కడుపు నింపుకోవటానికి (బరువైన కంఠంతో) శరీరాన్ని అమ్ముకోవలసిన పనుండదు.

మోహన్:- మనకలలన్నీనిజమైతే...

మోహిని:-నిజమై తీరతాయి.ఆ కలలను నిజం చెయ్యటానికే అన్యాయం. మోసం చేస్తున్నాం. (తగ్గుస్వరంతో) పేదతనంలో తిండిలేకుండా గడచిన రోజులు మర్చిపోలేదు. డబ్బులేని మనిషిని జంతువుకంటె హీనంగా చూస్తాడు.

మోహన్:- నాక్కూడా ఆకలితో గడిపిన రోజులు గుర్తున్నాయి మోహినీ న్యాయంగా పొట్ట నింపుకోవటానికి లక్ష ప్రయత్నాలుచేశా. కానిఎవరైనా ఉద్యోగం యిస్తేనా! పైగా తెల్లబట్టలు వేసుకుని పెద్దమనుషులుగా చెలామణి అయ్యే వాళ్ళంతా చీదరించుకున్నారు. దొంగనని పోలీసులకు రిపోర్టిస్తున్నారు. తప్పనిపరై జేబులు కొట్టటం మొదలు పెట్టాను.

మోహిని:- నువ్వు పురుషుడివి. అందుకే ఎదురు దెబ్బలుతిన్నా సహించగలిగావు. నేదో దారి చూసుకున్నావు. నేను స్త్రీని. అందులోనూ ఒంటరిదాన్ని పోరాడేశక్తి వుందికాని ధైర్యం లేకపోయింది. అందుకే తల వంచవలసి వచ్చింది. (తగ్గుస్వరంతో) కాని వంఘం ముందుకాదు. ఆత్మముందు. ఆ చీకటి రాత్రి .... భయంకరమైన తుఫానులో నడిచైవు బయలు దేరాను.....

(తగ్గుస్థాయినంగీతంతో పూర్వంజరిగిన ఘటనమళ్ళీ ప్రారంభమవుతుంది.భయంకరమైన తుఫాను ధ్వని. పెద్దగాళబ్దం చేస్తూ ప్రవహించే నది ధ్వని)

మోహిని:- (నెమ్మదిగా) జీవితంలావు కంటె భయంకరమైనప్పుడు దానినుండి విముక్తి పొందటానికి ఒకటేమార్గం. ఆత్మహత్య.....అది తప్ప వేరేమార్గం లేదు..... ఈ ప్రవహించే నదిలోనే తలదాచుకుంటాను. అక్కడే గాఢ నిద్రపడుతుంది. మళ్ళీ ఎప్పుడూ మెలకువ రాని నిద్ర. ఇక ఆకలి దప్పులూ దగ్గరికిరావు. ప్రపంచపుపాపపు చూపులూ..... (దూరంనుంచి అడుగుల చప్పుడు వినిపిస్తుంది) ఎవరు?

మోహన్:- (దగ్గరకొస్తూ) ఎవరు వంతెనమీద?

మోహిని:- మీరెవరు?

మోహన్:- (దగ్గరకొచ్చి)అర్ధరాత్రి అందులో ఈ భయంకరమైనతుఫానులో వంతెనమీద ఒంటరిగా..... చాలా నుంచా?

మోహిని:- వసంచం స్థిమితంగా బతకనివ్వక పోతే చావ నివ్వడు కూడానా?

మోహన్:- బతకాలనుకున్నవాళ్ళని ఎవరూ ఆపలేరు.

మోహిని:- నాకు బతకాలనిలేదు.

మోహన్:- పిచ్చిదానా, జీవితానికి జడిసి పారిపోయి చావుబట్లో తలదాచుకోవటం బలహీనుల లక్షణం.ధైర్యంగా బతకటం నేర్చుకోవాలి.

మోహిని:- ధైర్యం పూర్తిగా కోల్పోయాను.

మోహన్:- చాలాలనే ఉద్దేశం వదలిపెట్టి బతకటానికి ప్రయత్నించాలి. బతకటంకోసం పోరాడటం నేర్చుకోండి.

మోహిని:- నేను స్త్రీని. బలహీనురాల్ని. పిరికిదాన్ని. పోరాడలేను.... (వెక్కి వెక్కి ఏడుస్తుంది.)

మోహన్:- చాలా బాధపడుతున్నట్టున్నావు. తల్లి దండ్రులతో దెబ్బలాడి వచ్చావా?

మోహిని:- (వెక్కి వెక్కి ఏడుస్తూ) నేను అనాథను.... ప్రపంచంలో బాధపరూలేదు.... పూర్తిగా అనాథను.

మోహన్:- నువ్వు అనాథవుకావు

అనువాదం:-

కలగర సాంబశివరావు

నేటి నుండి మనిద్దరం కలిసి పోరాడుదాం.

మోహిని:- నాకు విశ్వాసం కలగటంలేదు.

మోహన్:- నామీదవిశ్వాసంలేదా?

మోహిని:- నామీద నాకే విశ్వాసం లేదు.

మోహన్:- మే మూలు [illegible] పోయాయి. తుఫాను ఆగిపో[illegible] నేనుకూడా నీలాగే సం[illegible] జడిసినవాడినే. కాని నా[illegible] వచ్చును. ఈరోజుమ[illegible] పోరాడదాం? మనం[illegible] మార్చిన సంఘమీ[illegible]

మోహిని:- (న[illegible] అదెట్లాసాధ్యం?

మోహన్:- చెప్తా కాని నీపేరు?

మోహిని:- మోహిని.

మోహన్:- నా పేరు మోహన్. మోహిని. మోహన్ కలిసి దేశాన్ని గడగడలాడిస్తారు. నీ అందం. నా తెలివి కంటె ఈ గుడ్డివాళ్ళను మోసం చెయ్యటానికింకేం కావాలి? దానికేం గాని నాతోరా....

(తగ్గుస్థాయి సంగీతంతో పూర్వదృశ్యం పూర్తవుతుంది. కొంతసేపు రైలుబండి శబ్దం వినిపిస్తుంది.)

మోహిని:- రెండేళ్ళలో దేశాన్ని గడగడలాడించాం.

మోహన్:- అందుకే ఇప్పుడు ప్రతి పేపరు రహస్య సుందరిగురించే రాస్తోంది చిన్నా, పెద్దా. ప్రతివాళ్ళ నోట్లోమాట డెవిల్స్‌డాటర్ పేరే.

మోహిని:- (బిగ్గరగా నవ్వుతూ) అవును నిజంగా డెవిల్స్ డాటర్‌నే. హహహా దెయ్యపుబిడ్డ (కొంతసేపాగి గంభీరంగా) కాని నేనుడెవిల్స్‌డాటర్ కావటానికి కారణం ఎవరో తెలుసా? తిన్నగా తమను భగవంతుని సంతానమని. అడబ్బంతా తిన్నగా తమకు భగవంతుని దగ్గరనుంచే వచ్చిందని అనుకునే ఈ బొజ్జలు పెంచినపేరే.

మోహన్:-అందుకే ఇప్పుడు భగవంతుని సంతానంమీద దయ్యపు సంతానం లెఖ్ఖపెట్టి ఒక్కొక్కరిమీద తగతీర్చుకుంటోంది.

మోహిని:- (తగ్గుస్వరంతో- తనలో తాను అనుకున్నట్టుగా) ఇప్పుడు నేను దయ్యపుబిడ్డను. కాని ఒకప్పుడు..... ఒకప్పుడునేనూ మా వవులబిడ్డనే. (కొంతెంగట్టిగా) మోహన్. ఇప్పటి వరకు నీకునాపూర్తిచరిత్రను చెప్పలేదు. ఇవ్వాళ అంతా చెప్పేస్తాను. నేనూ ఒకప్పుడు పెద్దయింటిబిడ్డనే. మాకూ ఎంతో డబ్బుండేది. పరువూ, ప్రతిష్ఠా వుండేవి. మాఅమ్మ నన్ను కళ్ళల్లో పెట్టుకు పెంచింది. మాఅక్కకు ముద్దులు చెల్లెల్ని ఒకప్పుడు.....

(తగ్గుస్థాయి సంగీతంతో పూర్వం జరిగిన సంఘటన మళ్ళీ ప్రారంభం. మోహిని దూరంనుంచి వంతోసంగా మాట్లాడుతూ దగ్గరికివచ్చే శబ్దం.)

మోహిని:- నా న్నా, నా న్నా మారిజట్టువచ్చాయి. నేనుఫస్ట్‌క్లాసులో పాస్ అయ్యాను నాన్నా. ఇదిగో.

తండ్రి:- గుడ్. వెరీగుడ్ చాలా సంతోషవార్తమ్మా. (బిగ్గరగా) ఇదిగో విన్నావా? మోహిని ఫస్ట్‌క్లాస్‌లో పాసయింది.

తల్లి:- (దగ్గర

ఈవారం గ్రహబలం

12-4-1964 మొదలు 18-4-1964 వరకు

గ్రహస్థితి

[illegible] బుధుడు [illegible] వృషభంలో శుక్రుడు, [illegible] రాహువు, ధనుస్సులో [illegible] కుంభంలో శని - మీనంలో [illegible] మీన, మేషాలలో రవి మీన, మేష, వృషభ మిథునాలలో చంద్రుడు.

మేషం

(అశ్వని. భరణి, కృత్తిక 1)

గ్రహబలం అనుకూలత ఉన్నది. గతి విషయంలోను అవసరమైన చట్టాలను చూపి కార్యసాధన చేస్తారు. వాక్చాతుర్యంతో ఎదుటివారిని మీదోనకు తిప్పుకుంటారు. ఎటువంటి మనిషి. అయినా మీ ఎదుట పడితే గట్టిగా మాట్లాడలేడు. వ్యవహారాలు చేస్తారు. కోర్టు కచ్చేరీలు పూర్తి అవుతాయి. ఆరోగ్యం బాగుంటుంది. ఆదాయం బాగుంటుంది. శుభ సంతోషకార్యాలకు ధనవ్యయం చేస్తారు. సాంఘిక విషయాలలో కీర్తి ఉన్నతం అవుతుంది. సత్కార్యం చేస్తారు. మీరు నాటక కళలయందు ఆసక్తి పెరుగుతుంది. దానధర్మాలు చేస్తారు. [illegible] కాంట్రాక్టులు పూర్తి అవుతాయి. [illegible] విషయంలోను ఆటంకాలు [illegible] విషయాలలో ఆనందం [illegible]. విందులలో, వినోదాలలో [illegible]. పాడిపంటలు బాగుం[illegible] వ్యాపారాలు తృప్తిగా [illegible] ప్రశాంతంగా సాగి[illegible]

వృషభం

(కృత్తిక 2,3,4. రోహిణి, మృగశిర 1,2)

[illegible] పరిస్థితులు ఎదు[illegible] పెద్దలతో అకారణ [illegible] సూచనలున్నవి. [illegible] వ్యవహారాలలో కార్యా[illegible] అవసరము[illegible] జాగ్రత్త [illegible]. కుటుంబ [illegible] కలిగించే [illegible] ఆరోగ్యాలు [illegible] తృప్తి [illegible] ఆరోగ్యం [illegible] శుభ [illegible] కొందరు [illegible] మేలు [illegible] కొంత మేలు [illegible] కలుగుతుంది. రావలసినడబ్బు సకాలానికి [illegible] ఖర్చులు తగ్గించాలని ఎంత ప్రయత్నించినా సాధ్యపడదు. బంధువులవల్ల కూడా నష్టపడే సూచనలున్నవి. గర్భకోశంలో నలత చేయవచ్చు. గాయాలు తగులకుండా చూచుకోండి. ప్రయాణాలు చేయడం మంచిదికాదు. ఉద్యోగవ్యాపారాలు మామూలుగా నడిచిపోతాయి.

మిథునం

(మృగశిర 3,4. ఆర్ద్ర, పునర్వసు 1,2,3)

[illegible] సంఘ రాజకీయాలలో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడి శత్రుత్వాలు, పట్టుదలలు పెరుగుతాయి. యీ సమయంలో శని [illegible] శాంతులు [illegible] కొంత మేలు కలుగుతుంది. రావలసినడబ్బు సకాలానికి [illegible] ఖర్చులు తగ్గించాలని ఎంత ప్రయత్నించినా సాధ్యపడదు. బంధువులవల్ల కూడా నష్టపడే సూచనలున్నవి. గర్భకోశంలో నలత చేయవచ్చు. గాయాలు తగులకుండా చూచుకోండి. ప్రయాణాలు చేయడం మంచిదికాదు. ఉద్యోగవ్యాపారాలు మామూలుగా నడిచిపోతాయి.

కర్కాటకం

(పునర్వసు 4. పుష్యమి. ఆశ్లేష)

అందరినీ నమ్ముతారు మీ వలెనే అందరూ ఉంటారని అనుకుంటారు. ఎదుటివారి మంచిచెడ్డలు విచారించకుండా వారి కష్టాలలో పాల్గొంటారు. అందు మీగురించి ఇష్టం లేకపోయినా ఒకరిద్దరు పెద్దలను కలుసుకుంటారు. మీ మాటకు గౌరవమిస్తారు. డబ్బు ఇబ్బందులుండవు మీ స్వంత ఖర్చులు కాకుండా అదనపుఖర్చుచేస్తారు పేరుప్రతిష్ఠలు బాగుంటాయి. బంధువృద్ధి కలుగుతుంది. విద్యాసంబంధమైన కృషి ఫలింపుకు వస్తుంది. రాజకీయాసక్తి పెరుగుతుంది. అందుకు తగిన అవకాశాలు కన్పించును. గురువులవంటి దైవభక్తులను కలుసుకుంటారు. ప్రయాణాలు సాగవు. కాంట్రాక్టులు, గవర్నమెంటు మంచి పెర్మిట్లు లైసెన్సులు సంపాదిస్తారు. వ్యవహారాలలో అనుకూలత ఉంటుంది. వృత్తివ్యాపారాలు లోగడ కంటే మెరుగుగా ఉంటాయి. సాహిత్య కృషి ఫలిస్తుంది. ఉద్యోగంలో మేలు కలుగుతుంది. శుభ కార్యాలలో పాల్గొంటారు.

సింహం

(మఘ, పుబ్బ, ఉత్తర 1)

వారం ప్రారంభంలో అనుకోని చికాకులు కనిపించును. వాటిని క్రమంగా సర్దుకునేటట్లు కొంతక్రమ కష్టం అంది మీరు మంచి ఉద్దేశ్యంతో చేసిన పనులు ఇతరులు అపార్థం చేసుకుంటారు. వారితో శుభకార్యాలకు ఆటంకాలు కలిగే వారుంటారు. వాటిని ఒక ముఖ్యమైన అప్పుడు నర్దుబాటుచేసి అనుకూల వాతావరణం కల్పిస్తాడు. బుధ గురువులనుంచి పరిస్థితులలో మార్పుకల్గి పనులు సుఖంగా జరుగుతాయి.

కన్య

(ఉత్తర 2,3,4. హస్త, చిత్త 1,2)

ప్రారంభంలో ఉన్న ఉత్సాహం, కార్యదీక్ష చివరివరకు ఉండదు. మిమ్ములను ఇతరులు అనుకునే మాటలు బాధిస్తాయి. నలుగురికంట పడడానికి తిరగడానికి ఇష్టముండదు. నమ్మకద్రోహం, వస్తు, ధన నష్టాలు కలుగకుండా జాగ్రత్త పడండి. బంధునష్టం కలుగు సూచనలున్నవి. కొందరి కర్మలలో పాల్గొనవలసి వస్తుంది. ఆదాయంలో లోపముండదు పట్టుదలలకు కోర్టు వ్యవహారాలకు దండుగఖర్చులు చేస్తారు. అధికారులతో జాగ్రత్తగా ఉండండి. అంతరంగిక రహస్యాలను ఎవరికీ చెప్పకండి. కుటుంబ విషయాలుకూడా చికాకుగా ఉంటాయి. మీరు కుటుంబవ్యవహారాలు నిర్లక్ష్యం చేస్తున్నారని వారు నిందిస్తారు. మీ ఆరోగ్యం బాగుండదు లాభంలేని ప్రయాణాలు చేస్తారు. వ్యవహారాలు తృప్తిగా సాగవు. సుఖంతక్కువ. వృత్తి వ్యాపారాలలో అసంతృప్తి కన్పిస్తుంది ఉద్యోగంలో మాటవస్తుందనే భయం కల్గుతుంది.

తుల

(చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

మీరు జాగ్రత్తగా ఉండడం చాలా అవసరం. కావలసిన వారితో కలహ ప్రసంగాలు చేస్తారు. కార్య మంచి చెప్పినా అది మీకు నచ్చదు మాటలలో తొందరపడి ఒకరిని విమర్శిస్తారు. ఆ మాటలు ఎదుటివారికి అందించి విరోధాలు కలుగచేసే వారుంటారు. కోర్టు కచ్చేరీలలో సాక్ష్యాలు చెప్పవలసి ఉంటుంది. రాజకీయాలలో సంబంధం [illegible] మీరు ఆర్థికంగా ఇబ్బంది [illegible] దగ్గర డబ్బు ఉండదు [illegible]. జాంబికానికి [illegible] అడిగినవారికి లేదనకుండా నర్దుతారు. [illegible] బంధువులను అనుమానిస్తారు. ప్రతిపనికి ఆటంకాలు కనిపిస్తాయి ప్రయాణాలు సాగవు. కాంట్రాక్టు పనులు అనుకున్నప్రకారం నెరవేరవు. కుటుంబ ఖర్చులు పెరుగుతాయి. ఆరోగ్యాలు బాగుండవు. వృత్తి వ్యాపారాలలో పెట్టుబడులు చాలని లోపం కనిపిస్తుంది. ఉద్యోగంలో అధికారుల మనసు కనిపెట్టి అణకువగా ఉండడం మంచిది. విద్యార్థులకు ఉత్సాహముండదు.

వృశ్చికం

(విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

శ్రమపడి పనులు చక్క చేసుకుంటారు. కార్యతలు పెరుగుతాయి. లోగడ బాధిస్తున్న అనుమానాలు తీరిపోతాయి. శత్రు బాధలుండవు. కోర్టు కచ్చేరీలలో అనుకూలత ఉంటుంది. దైవచింతన పెరుగుతుంది, గురువులవంటి పెద్దలను కలుసుకుంటారు. కార్యావర్గ బంధువులలో శుభ కార్యాలు జరుగుతాయి. పాడిపంటలు బాగుంటాయి. వ్యవసాయ పనులు ప్రారంభిస్తారు. కవుళ్లు కదపాలు ప్రాయడం పూర్తి అవుతుంది. బయట నుంచి రావలసిన బాకీలు చేతికందుతాయి. బంధుమిత్ర వర్గానికి సహాయం చేయడానికి డబ్బు ఖర్చుఅవుతుంది. పరీక్షలకు హాజరైన విద్యార్థులకు ధైర్యం కల్గుతుంది. 15,16 లలో సంతోష వార్తలందుతాయి. అధికారులను కలుసుకుంటారు. సంఘ కార్యాలలో పాల్గొంటారు. నూతన ప్రయత్నాలకు సమయంకాదు. వృత్తి వ్యాపారాలు లాభదాయకంగా ఉంటాయి. ఉద్యోగంలో మెరుగుదల సూచనలు కన్పించును.

ధనుస్సు

(మూల పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

మీరు ఎరుటివారి మంచిచెడ్డలతో నిమిత్తం లేకుండా చేతనైన సహాయం చేస్తారు. సంఘంలో కీర్తి ప్రతిష్ఠలు బాగుంటాయి. మీ బాగు చూచి ఓర్వలేనివారు కొందరు నిందలువేసినా మీకు వచ్చే నష్టం ఉండదు, కాకపోతే కొద్ది అశాంతి కలుగుతుంది. పిల్లల విద్యాభివృద్ధులు సంతోషం కల్గించును. కుటుంబంలో ఒకరిద్దరు దూర ప్రయాణాలు చేస్తారు. శుభ కార్య నిర్ణయాలు జరుగుతాయి ఆరోగ్యంలో గతంకంటే మెరుగుగా ఉంటుంది. అధికారులతో చర్చలు జరుపుతారు జవాబు దారీ పెరుగుతుంది. అందరితో మీ అంతరంగిక విషయాలు చెప్పకండి. కోర్టు కచ్చేరి వ్యవహారాలు అనుకూలించును. దూర బంధువుల నుండి అశుభవార్తలు వింటారు. పనివృద్ధి చేస్తారు ఆదాయంలో మార్పులు కనిపించవు. ఖర్చులు మామూలుగా ఉంటాయి. కుటుంబంలో ప్రశాంతత ఉంటుంది. వృత్తి వ్యాపారాలలో స్వల్ప [illegible] ఇబ్బందులు వచ్చి నర్దుకుంటాయి. ఉద్యోగంలో నూతన ప్రయత్నాలు చేస్తారు.

మకరం

(ఉత్తరాషాఢ 2,3,4. శ్రవణం, ధనిష్ఠ 1,2)

గ్రహబలం బాగుంది మీ ఆలోచనల ప్రకారం పనులు పూర్తి అవుతాయి మీకు సంబంధంలేని కొత్త ప్రయత్నాలు చేస్తారు అందుకు ప్రోత్సహించేవారుంటారు. నూతన పరిచయాలు చేస్తారు. కాంట్రాక్టు పనులు చురుకుగా సాగుతాయి. డబ్బు చేతికందుతుంది వ్యవసాయపనులకు. పెట్టుబడులకు డబ్బు ఖర్చు అవుతుంది ఇన్స్యూరెన్స్, కమీషన్ బేరాలు లాభించును. ఇరుగు పొరుగు వారికి ఉపకారాలు చేస్తారు. సంఘ. రాజకీయాలను గురించి దూర ప్రయాణాలు చేస్తారు. సమయవేళలలో పాల్గొంటారు, గొప్ప వారిని కలుసుకుంటారు. పత్రికా రచయితలకు. ఉపాధ్యాయులకు తీరిక ఉండదు. పాడి పంటలు బాగుంటాయి. కోర్టు వివాదాలు రాజీగా పరిష్కారమయే అవకాశాలు కన్పించును. మీ మాటకు విలువ ఉంటుంది పిల్లలవల్ల ఆనందం పొందుతారు. వృత్తి వ్యాపారాలలో పెట్టుబడులు పెంచి లాభాలు పొందుతారు. ఉద్యోగ ప్రయత్నాలు కలసివచ్చును.

కుంభం

(ధనిష్ఠ 3 4. శతభిషం, పూర్వాభాద్ర 1, 2 3)

అవేశాలు అనర్థాలకు కారణమవుతుంది. మీకు సంబంధములేని వ్యవహారాలలోకి దిగకండి. కొందరు వారి స్వలాభాలకు. మిమ్ములను ఇతరుల కలహాలకు లాగాలని చూస్తారు. అల్పుల సహవాసం వల్ల నిందలు వస్తాయి. గౌరవభంగానికి కారణమవుతుంది. స్వంత విషయాలు సక్రమంగా సాగిపోతాయి. మీ ఆలోచనలకు తగినట్టు అవకాశాలు కూడా కలసివస్తాయి. బంధువులకుచనువు ఇవ్వకండి అందువల్ల నష్టపడతారు. సోమవారం కోర్టు కచ్చేరీ వ్యవహారాలను అనుకూల వార్తలు వింటారు. పాడిపంటలు తృప్తిగా ఉండును. ఆర్థిక చిక్కులుండవు. ఆరోగ్య విషయంలో ముందు జాగ్రత్త తీసుకోవడం మంచిది. మీ మాటకు విలువ పెరుగుతుంది. పిల్లల విద్యాభివృద్ధులు ఆనందం కల్గించును. భూ, గృహ వసతుల ఏర్పాట్లు చేస్తారు. వృత్తి వ్యాపారాలు లాభించును. ఉద్యోగంలో మార్పులుండవు.

మీనం

(పూర్వాభాద్ర4. ఉత్తరాభాద్ర, రేవతి)

మీ నిజాయితీ, సత్కార్యం అందరూ మెచ్చుకుంటారు. శక్తి సామర్థ్యాలతో ఎటువంటి కష్టమైన పనులైనా పూర్తి చేస్తారు. మీకు ప్రోత్సాహాన్నిచ్చి సహకరించే స్నేహితులు లభిస్తారు. కాంట్రాక్టు పనులలో అధికారులను కట్టుకుని కావలసిన పనులు సవరించుకుంటారు. స్థిరాస్తికి సంబంధించిన వ్రాతకోతలు పూర్తి అవుతాయి. దూరప్రయాణాల ప్రయత్నాలు చేస్తారు, ఆదాయం పెరుగుతుంది. స్పెక్యులేషన్‌లో లాభిస్తుంది. కాని కొంచెం నిదానంగా పెట్టుబడులు పెట్టడం మంచిది. వినోద శాలలు చేస్తారు. విద్యార్థులకు ప్రోత్సాహముంటుంది. పాడిపంటలు తృప్తిగా ఉండును. పశువులు, వాహనాలు కొంటారు. శుభకార్యములు కలసి వస్తాయి. వృత్తి వ్యాపారాలు అభివృద్ధికి గొప్పవారిప్రోత్సాహముంటుంది. కుటుంబంలో ఆనందముంటుంది. ఉద్యోగంలో ఉత్సాహం కల్గుతుంది. లాభాలు కూడా పొందు అవకాశాలున్నవి.

మీ ప్రశ్నకు జవాబు

ఎం.ఆర్.నా.స్వా (కొత్తపోయిగుడ) ఈ సంవత్సరం కాంట్రాక్టు పనులు లాభించును.

[illegible] (కమలాపురం) వాల్లుమానము లలో వివాహముకు బలమున్నది.

[illegible] (సికింద్రాబాద్) మీకు స్థిరమైన ఉద్యోగం యీ సంవత్సరం లభిస్తుంది.

[illegible] (గోపామహాల్) జూలైలో [illegible] ఉద్యోగం పర్మెనెంటు అవుతుంది.

[illegible] (గుంటూరు) మీకు త్వరలో వివాహకాలం సమీపంలోనే ఉంది.

[illegible] (హైదరాబాద్) 1965 [illegible] వ్యాపారం అభివృద్ధిగా ఉ[illegible] మూడవకుమారుడు మీకు సేవచేయును.

[illegible] (చెన్నూరు) మీరు తల్లి తండ్రులకు సహాయంగా ఉంటారు. ఇంజనీరింగుకు సంబంధించిన డిపార్టుమెంటులలో ఉద్యోగం చేస్తారు. మకరలగ్న జాతకుడు ఇంజనీరు అగు సూచనలున్నవి.

[illegible] (సికింద్రాబాద్) మీకు ఇంజనీరింగులో సీటు దొరుకుతుంది. విద్య పూర్తి చేస్తారు.

[illegible] (చిక్కడపల్లి) వివాహం 19 వయసులో, మెట్రిక్ వ్యాపారం తారు.

[illegible] (చిక్కడపల్లి) మీ శ్రేయోభిలాషి యీ సంవత్సరం బయట సంబంధమవుతుంది పరీక్షలో ద్వితీయ శ్రేణి వస్తుంది.

[illegible] (ఖమ్మం) 28 వయసులో వివాహం జరుగును.

[illegible] (సీతాఫల్ మండి) గట్టికృషి చేయండి, యీ సంవత్సరం సినిమాప్రవేశముకు అవకాశములున్నవి.

[illegible] రెడ్డి (కర్నూల) పోయినవస్తువు కుటుంబంలోనే మాయమయింది.

[illegible] (నవాబుపేట) యీ సంవత్సరం ఆర్థికవృద్ధి తృప్తిగా ఉంటుంది.

[illegible] కిష్టయ్య [illegible] యీ సంవత్సరం [illegible] లో [illegible]

[illegible] వ్యాపారం అభివృద్ధిగా [illegible] మీకు సేవచేయును.

[illegible] (సికింద్రాబాద్) మీకు స్థిరమైన ఉద్యోగం యీ సంవత్సరం లభిస్తుంది.

[illegible] (గోపామహాల్) జూలైలో [illegible] ఉద్యోగం పర్మెనెంటు అవుతుంది.

[illegible] (గుంటూరు) మీకు త్వరలో వివాహకాలం సమీపంలోనే ఉంది.

[illegible] (హైదరాబాద్) 1965 [illegible] వ్యాపారం అభివృద్ధిగా [illegible] మీకు సేవచేయును.

మీ ప్రశ్న

మా పైవచనములను మీ భవిష్యత్తు గురించిన ఒక ప్రశ్నకు జవాబుయిచ్చుటకు ఏర్పాటు చేసినాము. ఈ క్రింది వివరములతో ఈ కూపను పంపినంతట జవాబుకు ఎదురు చూడవచ్చును

పూర్తి పేరు	P.S. Nagshetty
ప్రశ్న	....
పుట్టిన స్థలము పేరు	....
సమయము	....
పుట్టిన తేది	....
నిలానము	....

ఊపిరి పీల్చే భూగోళం

(8వ పేజీ తరువాయి)

టాంబోస్ వల్లపు ప్రాంతాలలోకూడ అంతే జరుగుతోంది.

దీనికి భిన్నంగా డోనెట్జ్ నదీ ప్రాంతం కురుస్క్, మాగ్నెటిస్క్, అపోమతి ప్రాంతాలు సంవత్సరానికి 3-5 మిల్లీ మీటర్ల చొప్పున పైకిలేస్తున్నాయి. యుక్రెయిన్‌లోని క్రివోయ్‌రోగ్ పట్టణం సంవత్సరానికి సెంటిమీటరు పైకిలేస్తోంది.

కాలంతోపాటు ఈ చలనాల దిక్కు ఎలా మారుతుందో మనకి తెలియనిమాట నిజమే, అది జరగడానికి కొన్ని శతాబ్దాలు పడుతుంది. మధ్యరష్యన్ పట్ట భూమి సాటికి 5 మిల్లీ మీటర్ల చొప్పున దాదాపు 10 లక్షలపట్లు పెరిగింది. ఈ ప్రాంతంలో పర్వతాలు ఎత్తు ఎదిగి వుండాలి. ఈ మార్పు పైకిలేస్తూగాని క్రిందికి దిగుతూగాని వుంటుంది. దీన్ని చూస్తే భూమిపై భాగం పూపిరి పీలుస్తూ, విడుస్తు వుంటుందా అనిపిస్తుంది.

భూమిలోపలి భాగంలో సంభవించే మార్పుల ఫలితంగానే ఈ మార్పు జరుగుతోందని తోస్తుంది. భూమిలోపలి భాగం విస్తరించినప్పుడు పైకి లేస్తుంది. ఘనీభవించినప్పుడు క్రిందికి దిగుతోంది. ఈ చలనాలు భూపరిభ్రమణంతోను, కాస్మిక్ ప్రభావాలతోను సంబంధం కలిగివున్నాయి.

ఏప్రిల్‌లోపల పుత్రప్రాప్తి ఉన్నది.

[illegible] (చిక్కడపల్లి) మీ సమస్యలు, ఆరోగ్యం ఆగస్టునుంచి చక్కబడతాయి.

[illegible] (విశాఖపాట్నం) మీ జాతకంలో సప్తమభావం చెడినది. అందువల్ల కుటుంబ విషయాలలో సమయోచితంగా ప్రవర్తించడ అవసరం

[illegible] (జనగాం) ప్రమోషన్ కొద్ది ఆలస్యంగా వచ్చును.

[illegible] (పాలెం) నాల్గు మాసములలో భార్య గర్భవతి అగును. గృహప్రాప్తిఉన్నది.

[illegible] (హైదరాబాద్) యీ సంవత్సరం వివాహమగును. అప్పటినుంచి జీవితం ఉత్సాహంగా ఉంటుంది. ఆయుర్దాయం 71 సంవత్సరములు.

[illegible] (గుంటూరు) మీ24 వయసునుండి ఉద్యోగం స్థిరపడి జీవితం ఆనందంగా ఉంటుంది. ఆరు మాసములలో వివాహాలబలమున్నది.

[illegible] (పొన్గల్) మీకు ఇంజనీరింగులో సీటు దొరుకుతుంది. విద్య పూర్తి చేస్తారు.

[illegible] (చిక్కడపల్లి) వివాహం 19 వయసులో, మెట్రిక్ వ్యాపారం తారు.

[illegible] (చిక్కడపల్లి) మీ శ్రేయోభిలాషి యీ సంవత్సరం బయట సంబంధమవుతుంది పరీక్షలో ద్వితీయ శ్రేణి వస్తుంది.

[illegible] (ఖమ్మం) 28 వయసులో వివాహం జరుగును.

[illegible] (సీతాఫల్ మండి) గట్టికృషి చేయండి, యీ సంవత్సరం సినిమాప్రవేశముకు అవకాశములున్నవి.

[illegible] రెడ్డి (కర్నూల) పోయినవస్తువు కుటుంబంలోనే మాయమయింది.

[illegible] (నవాబుపేట) యీ సంవత్సరం ఆర్థికవృద్ధి తృప్తిగా ఉంటుంది.

[illegible] కిష్టయ్య [illegible] యీ సంవత్సరం [illegible] లో [illegible]

"గానుగెద్దు"

(8వ పేజీ తరువాయి)

తగ్గిన వగం బరువూ మనసులో భారంగా మారి తిష్ఠవేసింది. నడకవేగం మరింత మందగించింది. కడుపులో ఆకలి కరకరమంటున్నా, అక్కడక్కడ ఎదురు పడుతున్న హోటళ్ళు అయస్కాంతాల్లా ఆకర్షిస్తున్నా లెక్కచేయకుండా నోరుచప్పరిస్తూ ముందుకుసాగాడు. దార్లో మిఠాయి దుకాణం దగ్గర ఆగి రూపాయి పెట్టి మిఠాయిలు కొన్నాడు వీధి మలుపు తిరుగుతూనే తనకోసం గుమ్మంలోనే ఆతృతగా తనకోసం నిరీక్షిస్తున్న భార్యనూ, పిల్లలనూ చూసి నవ్వుకున్నాడు. ఫస్టు శారీఖున వారికి తానేదో ఒరగ బెడతానని వారందరూ ప్రతినెలా అలానే ఎదురుచూస్తారు. కానీ ఎప్పుడూ ఒకటే. తెలిసుండికూడా దొరకని వాటికోసం నిరీక్షించడం ఒక రకపు ఆశావాద తత్వం. టికెట్టు దొరకదని తెలిసికూడా క్యూలో నిలబడతారు సినిమాచూడ్డానికి, అందనిదానికి కూడా ఆశించడం మానవసహజం!

ఇంట్లో అడుగుపెట్టగానే పద్మనాభాన్ని పిల్లలు వలుగురూ చుట్టుముట్టారు. మిఠాయి పొట్లం భార్య చేతికిచ్చి, నూతిగట్టు దగ్గర ముఖం కడుక్కొని, బట్టలు మార్చి, మడత మంచం మీద కూర్చున్నాడు. పెద్దమ్మాయి కాఫీ తీసుకొని వచ్చి యిచ్చింది.

పద్మనాభం కొద్దిగా కాఫీ చప్పరించి. మొహంచిట్లించి విసుగ్గా గ్లాసు కింద పెడుతూ "వరం....వరం...." అని కేకవేసాడు.

వరలక్ష్మి పేటులో మిఠాయి తీసుకొనివచ్చింది. అది అతనికి అందిస్తూ "ఏమిటి?" అంది.

"కాఫీలో బెల్లం తగలవేశావేం?"

"చక్కెర లేదు." సావధానంగా వచ్చింది సమాధానం.

అది తన అసమర్థత్వానికి చురక. కనుక అతడిక అంతటితో ఆ ప్రస్తావన ఆపేసాడు. ప్లేటులోని లడ్డూను విరిచి నోట్లో వేసుకున్నాడుపదో ఆలోచిస్తూ యింటి ఎదురుగా బయల్లోవున్న సున్నపుగానుగను చూస్తున్నాడు. గంతలు కట్టిన ఎద్దు గానుగను భారంగా లాగుతోంది. అడుగు గరగరమంటూ నలుగుతోంది.

అతడు నవ్వుకున్నాడు!

జీవితాన్ని కష్టాల్ని చులకనగా తీసుకోవడం అతని అదృష్టమనే చెప్పాలి. లేకపోతే అతడు ఎప్పుడో జీవిత పోరాటంలో ఓడిపోయేవాడు. ఆ నవ్వు ఎప్పుడో అంతరించిపోయేది.

తనకి, ఆ ఎద్దుకి భేదమేమిటి? తనూ యీ సంసారాన్ని గుడ్డిగానే యీడుస్తున్నాడు. ముందేముందో తెలియకుండా గమ్యమనేది లేకుండా గానుగ క్రింద తయారైన అడుసులా తన పిల్లలు [illegible] వారు. దానికి గానుగ లాగడం, తిరడం తప్ప వేరే పని లేదు. తమా అనే, పనిచేసి నాటుగు జీతం రాళ్లు సంపాదించి సంసారాన్ని పోషించడం వారితో కూడా బతకడం ఆ ఎద్దు శరీరకంగా దెబ్బలుతింటే, తాను మానసికంగా తింటాడు. ఎటొచ్చి అది తనలా ఆలోచించలేదు. అదే మంచిదేమో? దానికి మనవంటూ, ఆలోచనా శక్తంటూ వుంటే అదీ తనలాగే ఆలోచిస్తుందా?

వరలక్ష్మి యింట్లోకి నెలపొడుగునా కావలసిన సరకుల జాబితా అప్పగిస్తుంది అలవాటు ప్రకారం. భర్త ఆఁ ఊఁ, అనడం తప్ప, అట్టే శ్రద్ధ చూపక పోవటం చూసి విసుక్కొని "ఇంతకూపమంటారు? తెస్తారా, లేకుంటే పెద్దబ్బాయిని పంపనా?" అంది గట్టిగా పద్మనాభం ఆలోచనల్లోంచి తేరుకొని "ఏమి నీ పాడా?" అన్నాడు. వరలక్ష్మి మూతి మూడొంకల్లు తిప్పి, వెళ్ళిపోయింది.

పద్మనాభం ఆమెచేయి పట్టుకొని నిలేసి "అమ్మగారికి అలుకవచ్చినట్లుంది. ఆ సరకుల జాబితా యిట్లా వ్రాసి పారెయ్యి నేను చూసుకుంటాను, కావాలంటే నీ అలుక తీర్చడానికి ఒకే పూదరు డబ్బా కూడా తెచ్చి పెడతాలే" అన్నాడు.

వరలక్ష్మి నవ్వుతూ చెయ్యి విడిపించుకొని "వాల్లెండి సరాగాలు అదొక్కటే తరువాయి నా అందానికి...." అని కాయితం వెనిసిలు తెచ్చి జాబితా వ్రాయడం ప్రారంభించింది.

వరలక్ష్మి కాస్త నలుపు. కాపరానికి వచ్చిన కొత్తలో వజానికొక పొడరు డబ్బా చొప్పున ఖర్చుచేసేది. పిల్లలు పుట్టాక అందు మీద అభిరుచి తగ్గిపోయింది. కానీ పద్మనాభం యిప్పటికీ ఆ మాటంటే ఆమె ఉడుక్కుంటుంది.

అతడు ఆమె కొండవీటి చాంతాడులా వ్రాస్తున్న జాబితాచూసి తలపట్టుకుంటాడు. అందులో సహవాసైనా తానుతనే. తెలియకుండా ఆమె వ్రాయడం మానదు. లిస్టుపూర్తిచేసి అతని చేతికిచ్చింది. పద్మనాభం చొక్కా తీసుకొని బజారుకు బయలుదేరాడు. వీధిలో కామక్కూర్చున్న పాలవాడు. చాకలి, పనివానిని చుట్టుక్కునలేచి వంగి వంగి దండాలు పెట్టారు. అంతవినయం. మర్యాద ప్రదర్శించేది ఆ ఒక్కరోజే. పద్మనాభం వారికివ్యాప్తిన డబ్బును ముట్టజెప్పి వంపాడు. పాలవాడి లాభాలుపద్మనాభం జీతానికి రెట్టింపు. చాకలి యిటుపాత పద్ధతిలో వృత్తి చేస్తు. అటుకొత్త పద్ధతిలో లాండ్రీపెట్టి. రెండుచేతులా సంపాదిస్తున్నాడు. పనివానికి తిండికి వయాప్రకారం ఖర్చు లేకపోగా. పలు పాదాలు అరవై. డెబ్బై రూపాయలు సంపాదిస్తుంది వదిళ్ళలో పనిచేసి. తాను ఆఫీసులో పని ఇష్టమున్నా లేకున్నా ప్రతిరోజు చేసితీరాలి వీరికి కావలసినంత స్వేచ్ఛ! ఇష్టముంటే పని చేస్తారు. అయినా వీరు తనని "తవరికేం బాబూ! మారాజులు కడుపులో పల్లకదలకుండా కుర్చీలో కూర్చొని పనిచేస్తే, గవర్నమెంటోళ్లు వొందల కొందలు ఫస్టొచ్చేందినగనే చేతిలోపోసేస్తారు." ఇత్యాదిగా పొగడుతారు ఇది మరీ గడుసుతనం.

పద్మనాభం బజారుకి చేరుకొన్నాడు. అలవాటుకొద్దీ తిన్నగా కాఫీకొట్టు వంక నడిచాడు. అంతకు ముందే డబ్బు తీసుకొన్నాడు కాబట్టి పావుకారు చాలా మర్యాద చేసాడు. కూర్చోడానికి కుర్చీవేయించి, దుకాణం వెనుక నేవున్న యింట్లోనుంచి కాఫీ తెప్పించి యిచ్చాడు. దాని వాసనచూసి అది కాఫీయేనా, లేకపోతే వారింట్లోతయారైన కొత్తరకపు ద్రవపదార్థమా అని అనుమానిస్తుండగా పావుకారు తాగండి, వింతులుగారూ! సందేహించకండి. అయినా మీలోటి గొప్పోళ్లకి మాకాఫీలేం నచ్చుతాయి. సర్కారీ వారి కొలువులో వున్నారు. డబుల్ స్ట్రాంగుకాఫీలు తాగుతారు. మాదే ముంది, ఇహాళ్ళ లాభంవస్తే, రేపు నష్టం. తలమీద వెంట్రుకలన్నీ వనులపైగా అదపాదడపా అధికారుల అదమాయింపులు మీరేమో జీతాలు ఎంత పెరిగినా సాలవని సమ్మెలు దేస్తుంటారు. మేం తప్పనిసరై సరకుధర నయాపైసా పెంచినా పెద్ద గొడవ వస్తారు. ఏం చెప్పమంటారు బాబూ! లోకంతీరు అలావుంది కలికాల మహాత్మ్యం"అంటూ చిన్న ఉపన్యాసమిచ్చాడు.

మర్యాదకోసం కాఫీవాసన, రుచి వెగటుగానేఉన్నా తాగేసాడు కళ్ళు మూసుకొని. కాఫీ యిచ్చిన గ్లాసు మాత్రం వెండిది. "పోనీ గ్లాసైనా బావుంది" అని గొనుక్కున్నాడు పావుకారు గ్లాసు ఇంట్లోకి వంపేశాడు. ఆయన ఇచ్చిన ఉపన్యాసం నట్టి ఊతదంపుడని పద్మనాభానికి తెలుసు. పైకి చెప్పక పోయినా. ఆదాయపుపన్ను కట్టకుండావున్న దాదాపు అరలక్ష దాకా చారిస్థి పావుకారికి వుందని అందరికీ తెలుసు. "నేడు నగదు - రేపు అరువు," అనే బోర్డునుచూసి అక్కడ అరువియ్యరని ఎవరన్నా అనుకుంటే అతిశుద్ధ పొరపాటు. పావుకారు మొగ మెరువ బాగా పున్నవారందరికీ ఖాతాఇవ్వడానికి తయారేఅయితే నెలా ఖరున కాకీపడ్డ సొమ్ముకి కాస్తవడ్డీ నూటికీ. నెలకీ ఒక రూపాయి వంతున చెల్లించాలి, కనీసపు చార్జీ అర్ధరూపాయి. పావుకారు ఆర్థిక శాస్త్రి లేమీ చదవకపోయినా, వ్యాపారంలో కిటుకులన్నీ వంటబట్టినవాడే. ఈ చిన్న వడ్డీ మొత్తాలలోనే యిరవై ఏళ్ళల్లో మేడ కట్టించాడు.

పద్మనాభం తవకుకావల్సిన సరకులు కట్టించాడు. ఆ న్నీ లెక్కప్రకారం గోతంలో వేయించి, ఖాతాపుస్తకంలో ఎక్కించినతరువాత పావుకారు "దీపాలెట్టినతరువాత మీదే మొదటిబోణీ, అడ్వాన్సుగా ఏమన్నా....."అంటూ నసిగాడు. పావుకారికి అయిదు రూపాయలిచ్చి, సామాను రిక్షామీద వేయించుకొని యింటికి మరలాడు పద్మనాభం.

గోతంలోని సామాన్లన్నీ తీసి సరామర్శించిన తరువాత వరలక్ష్మి ఒక్కొక్కదానినే పరామర్శించింది. విమర్శించింది. ఆమె అభిప్రాయం ప్రకారం "నువ్వుల మూటలో వేరుశనగ నూనె కల్తీ అయింది. చక్కెర బాగులేదు. పెసరపప్పు తక్కువ రకానిది మిరప కాయల్లో తొక్కులు ఎక్కువగా ఉన్నాయి. బియ్యం యీ శతాబ్దంలో మరపట్టినవేనా? గోధుమ రవ్వలో పురుగులు సహవాసేరు." యిలా తలో దానికీ తలోవంకా పెట్టేటప్పటికి, చివరికి, అతడికి సరకులు వాణ్యం చేయడం రాదని తేల్చింది.

"పోనీ, నీవే యికపైన వెళ్ళితే రాదు?" అని విసుగ్గాఅన్నాడు పద్మనాభం.

వరలక్ష్మి నవ్వింది. "నేను వెళ్తే బజారంతా కొనేసేదాకా రానని మీరేగా ఎప్పుడూ చెప్పుతారు. మరచిపోయారేమిటి?" అంది.

పద్మనాభం జవాబు చెప్పకుండా ఒక పొతపు పుస్తకంలో తలదూర్చాడు. వరలక్ష్మి కూతురువిహాయంతో వాటిన్నిటినీ వంటింటిలోనికి తరలించడానికి పూనుకుంది. ఉన్నట్లుండి పెద్దపిల్ల ఒక్కఉరుకులో తండ్రి మీద పడి "నాన్నాయ్! తేలు! తేలు!" అని అరిచింది, పద్మనాభం చేతిలో పుస్తకం దిగజారిపోయింది. "ఎక్కడే?" అని అడిగాడు గాభరాగా, ఆపి

"దేశద్రోహులు" చిత్రంలో దేవిక, రామారావు

అమెరికాలో నటీనటుల శిక్షణ పద్ధతికి శ్రీ అక్కినేని ప్రశంస

నాటక కళకు ప్రోత్సాహకరంగా ఉండగల కళాశాల నొకదానిని ఆంధ్రలో బహుశః హైదరాబాద్‌లో నెలకొల్పినట్లయితే దేశం మొత్తంలో నాటకరంగానికిఇతోధికంగాఉపయుక్తంకాగలదని సినీనటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు అభిప్రాయపడ్డున్నారు.

అద్భుతంగా ప్రత్యేక పద్ధతిలో నటనలో శిక్షణనిస్తున్న ఉత్తమ పాఠశాలను న్యూయార్కులో ఆయన చూశాక తన చిరకాల వాంఛా స్వప్నం ఫలించిందని ఆయన అనుభూతి చెందుతున్నారు.

అమెరికన్ నాటక కళకు పుట్టిల్లయిన న్యూయార్కులో నాటకశాలను సందర్శిస్తూపారిశ్రామికంగాను, సాంకేతికంగాను వైజ్ఞానికంగాను, అత్యంత పురోభివృద్ధిని సాధించిన అమెరికాదేశంలో నాటక కళకు, లలిత కళలకు లభిస్తున్న ప్రాధాన్యతని ప్రాముఖ్యతలకు, ఆయన ఆశ్చర్యం వెలిబుచ్చారు. తన భావిజీవితంలో "ఒక్క హీరో" లాగే గడపకుండాతను నేర్చుకున్న దానిని యువకులకు, క్రొత్తవారికి బోధించి వారితో కలసి మెలసి పనిచేయడానికి ఏమాత్రం వెనుదీయనని ఆయన సంసిద్ధతను వెలిబుచ్చారు.

భారత దేశంలోకళాకారులు, కళాభిమానులకు కొదువ లేదు. వారు అమెరికన్ కళాకారులకు ఏ విషయంలోను ఏ మాత్రం తీసిపోరు. అయితే భారతీయ కళాకారులకు సరిఅయిన ఆధునిక పరికరాలు, సాంకేతిక నదుపాయాలు లేని మాట మాత్రం వాస్తవము. అదే వారికి అందుబాటులో వుంటే తమ కళలన్ని చూపించగలిగే వారని నాగేశ్వరరావుగారి అభిప్రాయము.

శ్రీ నాగేశ్వరరావు నాటక ప్రదర్శనలను చూసారు. నటీనటులు, దర్శకులను కలుసుకున్నారు. అందులో ఒక నాటకం ఇతివృత్తం, కథ అచ్చు భారతీయ విషాదాత్మక చిత్రంలా నుండడం ఆయన్ను ఆశ్చర్యపరచినది.

న్యూయార్కులో శ్రీ నాగేశ్వరరావు ఐక్యరాజ్యసమితి సహాయ కార్యదర్శి శ్రీ సి. వి. నరసింహన్, తదితర భారతీయ అధికారులను కలుసుకున్నారు. వాయిస్ ఆఫ్ అమెరికా తెలుగు భాషలో కార్యక్రమాలను ప్రసారంచేయని కారణంవల్ల తమిళ ప్రసారంలో ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఆయన, శ్రీ సి. వి. నరసింహన్ ప్రస్తుతం కొలంబియా విశ్వవిద్యాలయంలో భారతీయ సంగీతానికి ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న టంగుటూరి సూర్యకుమారితో విందారగించారు.

వీరు మే 11వ తేదీన వాషింగ్‌టన్ బిర్‌లాన్‌లో గాయనరాజల పాటలు, పిటర్స్‌బర్గు, క్లెవిలాండ్, లాన్‌సింగ్, పీటర్స్, లాన్‌సింగ్, అస్టిన్, డలాస్, సైంట్‌లూయిస్, బ్రిస్టాల్, నగరాలను సందర్శిస్తారు.

న్యూయార్కులో మే 14 నుండి జరిగే వరల్డ్ ఫైర్‌ను చూసాక స్వదేశానికి తిరిగి వస్తారు.

'పల్నాటి యుద్ధం'

అనురూపా పిక్చర్సువారు 'పల్నాటి యుద్ధము'ను చిత్రంయదలచినట్లుగా తెలుస్తోంది దీనినిదివరలో కీ॥ శే॥ గూడవల్లి రామబ్రహ్మంగారు చిత్రంగా తీశారు వీరప్పుడు అంతకంటె ప్రతిభావంతంగా నిర్మించాలని సంకల్పించినట్లు వార్తలు వస్తున్నాయి దీనిలో నాయకపాత్రను శ్రీమతి భానుమతి నిర్వహించనున్నదని. శ్రీ రామినీడు దర్శకత్వం నిర్వహిస్తారని తెలుస్తోంది.

* * *

గ్రంథాలయ భవన నిర్మాణానికి ఫిలిం ప్రదర్శనము లోడ్పాటు

విజయవాడలోని శ్రీ వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయం భవనాల నిర్మాణ నిధికి నవయుగ ఫిలిమ్ డిస్ట్రిబ్యూటర్సు రూ. 500 లు, ప్రసాద్ ఆర్టు ప్రొడక్షన్స్ రూ. 250 లు, బాబూ మూవీస్, రవీంద్ర ఆర్టు ప్రొడక్షన్స్ విడివిడిగా రూ. 116 లు శ్రీ సి. హెచ్. రామచంద్రరాజు రూ. 516 లు శ్రీ వి. రాధాకృష్ణరావు రూ. 116 లు విరాళమిచ్చినట్లు గ్రంథాలయం కార్యదర్శి శ్రీ పి. జి. బెనర్జీ ఒక ప్రకటన చేసారు కొత్తగా నిర్మాణమయ్యే ఈ భవనాలలో రిఫరెన్సు లైబ్రరీ, బాలల థియేటర్ ప్రముఖ సినీనటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు పేట ఒక ఆడిటోరియం ఏర్పాటు అవుతాయని ఆయన పేర్కొంటూ భవనం మొదటి అంతస్తు పూర్తి అయిందని. భవనం నిర్మాణం వచ్చే జూన్ ఆఖరుకు పూర్తి కాగలదన్నారు.

* * *

ప్రైవేటు సంస్థలచే డాక్యుమెంటరీ చిత్రాల నిర్మాణం

ప్రైవేటు సంస్థలు నిర్మించే డాక్యుమెంటరీ చిత్రాలను కూడా ఫిల్ము శాఖ యిక్కడ విడుదల చేస్తుంది. 1962లో భారతదేశ పై చైనా దురాక్రమణ జరిపిన అనంతరం, కేంద్ర పౌర సమితి అధ్యక్షులు శ్రీమతి ఇందిరా గాంధీ సూచనపై యీ పథకం అమలులోకి వచ్చింది ఓల్గా ప్రదర్శ్ లిమిటెడ్ వారు నిర్మించిన 'పంచమ నేత్రం' అనే డాక్యుమెంటరీ యీ నెల 10వ తేదీన కేంద్ర సెన్సారు సమితి అధ్యక్షులు శ్రీమతి. ఇందిరాగాంధీ ప్రదర్శనం చేయబడుతుంది. ఇండియన్ ఆయిల్ సంస్థ, హిందుస్తాన్ లివర్ సంస్థ నిర్మిస్తున్న మరో రెండు చిత్రాలు త్వరలో పూర్తయ్యాయి.

దేశంలో అత్యవసర పరిస్థితినిగురించి జాతి ఐక్యత శక్తి పెంపుదలకు దోహదం చేసే ఇతరవిషయాలను గురించి ప్రైవేటు పారిశ్రామిక వ్యాపారసంస్థలు తక్కువ నిడివిగల డాక్యుమెంటరీ చిత్రాలను నిర్మించేటట్లు వారిని ప్రోత్సహించేందుకు యీ పథకం ఉద్దేశించబడింది. కేంద్ర సమాచార శాఖ రేడియో మంత్రిత్వశాఖ సహకారంతో యీ పథకం అమలు జరుగుతోంది.

'దాగుడు మూతలు'

డి.వి యస్. ప్రొడక్షన్స్‌వారునిర్మించే ఈ చిత్రంచాలాకాలంనుంచిదాగుడుమూతలాడుతోంది కాని ఇప్పటికి మూడు వంతులకు పైగా షూటింగు పూర్తి అయింది మిగతా చిత్రంకూడా పూర్తి చేసి ఈ నెలాఖరులోగా విడుదల చెయ్యాలని డి. వి. యస్. గారి ఆశయం. దీనిలో రామారావు, సరోజాదేవి, గుమ్మడి సూర్యకాంతం మొదలైనవారు నటిస్తున్నారు. మాటలు ముళపూడి వెంకటరమణ. పాటలు, శ్రీ శ్రీ సంగీతం: మహాదేవన్ దర్శకుడు ఆదుర్తి సుబ్బారావు, నిర్మాత శ్రీ డి. వి. నారాయణ.

* * *

'పీటల మీద పెళ్లి'

వి. ఆర్. ఫిలిమ్సు పేరుతో శ్రీఘంటసాల కృష్ణమూర్తి ఆధ్వర్యంలోనిర్మించబడిన చిత్రం పూర్తియై మార్చి 21 వ తేదీన సెన్సారయింది. త్వరలోనేఆంధ్ర దేశమంతటా విడుదలకు ఏర్పాట్లుజరుగుతున్నాయి. దీనిలో జగ్గయ్య, గుమ్మడి రమణారెడ్డి, కృష్ణకుమారి. మొదలైనవారు నటిస్తున్నారు రచన వి. శివరామకృష్ణ, సంగీత- అశ్వత్థామ దర్శకుడు-ఘంటసాల కృష్ణమూర్తి.

* * *

తిరిగి "గొల్లభామ" నిర్మాణం

పద్దెనిమిది సంవత్సరాల క్రితం శోభనాచల పిక్చర్స్‌వారు నిర్మించిన తెలుగుచిత్రాన్ని శేఖర్ ఫిలిమ్సు అనే సంస్థ తిరిగి నిర్మిస్తోంది. ఎన్. టి. రామారావు. సావిత్రి, విజయలక్ష్మి, రేలంగి, గిరిజ, ముక్కామల, రాజనాల, పుష్పవల్లి మొదలైనవారు నటిస్తున్నారు. దర్శకత్వంకూడా శేఖరే నిర్వహిస్తున్నారు, రవికాంత్, నాగయ్య కెమెరా నిర్వహిస్తున్నారు.

"వీరమార్తాండ"లో పద్మిని

'సత్యనారాయణ మహాత్మ్యం'

అశ్వరాజ్ వారు నిర్మిస్తున్న ఈచిత్రం అయిదురీళ్లు పూర్తి అయింది. కాని మార్చి 16 వ తేదీ రాత్రి హఠాత్తుగా రక్తం పోటు వల్ల ఈ చిత్రం దర్శకుడు శ్రీ రజనీకాంత్ మరణించటం వల్ల, నిర్మాణ కార్యక్రమంలో కొంతమందగించింది. ఆ చిత్రానికిప్పుడు మరొక దర్శకుని నిర్ణయించుకోటంలో నిర్మాతలు నిమగ్నులై యున్నారు, త్వరలోనే నిర్ణయం కాగలదు.

* * *

'సింహాచలక్షేత్రమహిమ'

సరస్వతీమూవీస్ అండ్ వెంకటేశ్వర ఫిలిం కంపెనీవారు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈచిత్రంసగం వైగాషూటింగు జరిగింది ఈమధ్యనే పి బి. శ్రీనివాస్ పాడిన ఒక పాటను చిత్రీకరించారు. దీనిలో కాంతారావు. రాజనాల, చలం, నాగయ్య, కృష్ణకుమారి, విజయలక్ష్మి, గిరిజ సూర్యకాంతం, మొదలైనవారు నటిస్తున్నారు. మాటలు - పాటలు రాజశ్రీ, సంగీతం టి. వి. రాజు, దర్శకుడు బి. వి. ప్రసాద్.

"రాముడు-భీముడు"లో ఎల్. విజయలక్ష్మి

చిత్రభూమి

"దేశమంటే మనుషులోయ్" నిర్మాణానికి సన్నాహాలు

సుగంధి పిక్చర్స్‌వారు ఈచిత్రాన్ని నిర్మించటానికి ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలుస్తోంది. "దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుజులోయ్" అన్న గురజాడవారి మహత్తర భావాన్ననుసరించి ఈ సాంఘిక చిత్రాన్ని నిర్మించబోతున్నారు. దీనిలో ముక్కామల. రమణమూర్తి, ఉషాకుమారి. నటిస్తున్నారు. ఇంకా ఇతర నటీనటులు నిర్ణయం కాలేదు. మాటలు పాలగుమ్మి పద్మరాజు. సంగీతం: పెండ్యాల దర్శకుడు సి. యస్. రావు.

* * *

'కర్ణ'

పద్మినీ పిక్చర్సువారి పూర్తి కలరు చిత్రం 'కర్ణ' త్వరలో ఆంధ్రదేశమంతటా విడుదల చేయటానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ చిత్రం అరవంలో కూడా నిర్మించి, తమిళ నాడులో విడుదల చేశారు. దీనిలో శివాజీ గణేశ్, ఎన్. టి. రామారావు, సావిత్రి, దేవిక మొదలైనవారునటించారు ఈచిత్రంలో కృష్ణుడుగా రామారావు ప్రశంసనీయంగా నటించారు. అరవ దేశంలో కంటే ఈ చిత్రం ఆంధ్రదేశంలో ఎక్కువ విజయవంతంగా ప్రదర్శింప బడుతుందని దర్శకుడు శ్రీ బి. ఆర్. పంతులు అభిప్రాయ పడుతున్నారు. దీనికి మాటలు నరసరాజు, సంగీతం విశ్వనాథం. పాటలు సి. నారాయణరెడ్డి.

"కర్ణ"చిత్రంలో సావిత్రి

'మేరే నసీమ్'

జి. పి. సిప్పీ ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మిస్తున్న ప్రణయరస చిత్రం మొదటి పాట గతవారంలో రికార్డుచేయబడింది. ముంతాజ్‌తో ఈ పాట చిత్రీకరణ జరిగింది. ఆశాభోస్లే, బిశ్వజీత్, రాజేంద్రనాథ్, ధూమల్, అచల, జానీ హుస్సేన్ ఇందులో నటిస్తున్నారు. వీరుగాక మరొక పన్నెండు మంది ఇందులో పరిచయం కాబోతున్నారు. దర్శకుడు అమర్ కుమార్, సంగీతదర్శకుడు ఓ. పి నయ్యర్ పాటలను మజ్‌రూహ్ వ్రాశారు.

* * *

తమిళ చిత్రానికి శంకర్ జైకిషన్ సంగీతం

తమిళ నిర్మాత వేలుమణి నిర్మించనున్న ఒక తమిళచిత్రానికి బొంబాయి సంగీత దర్శకులు శంకర్ జైకిషన్ సంగీతం సమకూర్చుతారు వేలుమణి హిందీలో నిర్మిస్తున్న "రాజ్‌కుమార్" చిత్రానికి శంకర్ జైకిషన్ సంగీత

నవ

	—	[illegible]
	—	[illegible]
ప్యారేజైజ	—	[illegible]
బసంత్	—	[illegible]నసులు
అంజలి	—	మూగమనసులు
కమల్	—	నటిసావిత్రి

హిందీ

దిల్‌షాద్	—	మేరేమెహబూబ్
ప్రభాత్	—	బేటీబేటా
రాయల్	—	వోకాన్‌థీ?
మినర్వా	—	వోకాన్‌థీ?
కృష్ణ	—	బహురాణి
ప్యాలెస్	—	బిడి
మనోహర్	—	జిద్దీ
జమరుద్	—	చార్‌దర్వేష్
ఫటరాజ్	—	చార్‌దర్వేష్
లిబర్టీ	—	ఇసారా
ప్రకాష్	—	ఇసారా
అలంకార్	—	ఇసారా

ఇంగ్లీషు

[illegible]జా	—	రోప్
[illegible]ట్ హౌస్	—	ఐ లవ్. యు లవ్
[illegible]పక్	—	ఆబ్సెంట్ మైండెడ్ ప్రొఫెసర్
టివోలి	—	ది అలామొ
ఎంబసి	—	ఎ వెరీ ప్రైవేట్ ఎఫైర్
డ్రీమ్‌ల్యాండ్	—	అడ్వైజ్ అండ్ కన్సెంట్

నేపాలీ చిత్రంలో మాలాసిన్హా

బి. ఎస్. రావ రచించిన కథ నాధారంగా తీసుకుని నేపాలీభాషలో నిర్మించబడుతున్న "మైతిమర్" అనే చిత్రంలో హిందీ నటి మాలాసిన్హా నటిస్తోంది." బి. ఎస్ రావ స్వయంగా దర్శకత్వం వహిస్తున్నారు.

* * *

'పింక్ రేకె పంఛీ'

నిర్మాత అనంతరాజ్, సంగీత దర్శకుడు సలీల్ చౌదరి దర్శకత్వంలో నిర్మిస్తున్న చిత్రం "పింక్ రేకె పంఛీ"వారం రోజులు వరుసగా ఫిల్మిస్తాన్ స్టూడియోస్‌లో జరిగింది. మీనాకుమారి, బలరాజ్ సాహనీ, మహమూద్ ఆశిత్ సేన్ పాల్గొన్నారు. శైలేంద్రవ్రాస్తున్న మొదటిరెండుపాటలనుత్వరలో రికార్డు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

* * *

'కైసే కహూ'

బృందావన్ పిక్చర్స్ వారునిర్మించిన చిత్రం "కైసేకహూ"విడుదలకుసిద్ధంగా వుంది. బిశ్వజిత్, సంధా, సాజ్, రెహమాన్, మన్ మోహన్‌కృష్ణ, దుర్గాఖోటె, ఆశిత్ సేన్, ఓంప్రకాష్ మొదలైనవారు నటించారు. దర్శకుడు ఆత్మారాం, ఛాయాగ్రహణం వి. కె. మూర్తి నిర్వహించారు. షకీల్ బదాయునీ పాటలకు ఎస్, డి. బర్మన్ సంగీతం సమకూర్చారు.

* * *

బొంబాయిలో విశ్వనాథన్ రామమూర్తి సంగీత కార్యక్రమం

సంగీత దర్శకులు విశ్వనాథన్, రామమూర్తి ఈ నెల 18 వ తేదీన బొంబాయిలో తమ 40 మంది సభ్యులున్న బృందంతో బ్రహ్మాండమైన సంగీత కార్యక్రమం ఇవ్వబోతున్నారు. సేవధ్య గాయకులు టి. ఎమ్. సౌందరరాజన్, పి. బి. శ్రీనివాస్, గోవింద రాజన్, రాఘవన్, చంద్రబాబు, మన్ మోహన్ ఠాకూర్, పి. సుశీల. ఎల్. ఆర్. ఈశ్వరి పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమం భారత కళామన్ రమేవారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతోంది.

తొలగిపోయినభ్రాంతి

"గరీ రేప్పొద్దుటేల సినబాబుగారు సీమనుండి వస్తారంటే!" అన్నాడు కొండడు, అన్నంముద్ద నోట్లో పెట్టుకుంటూ.

"ఓరు సెప్పినారు మావా? " గరిటితో చారు వడ్డిస్తూ అంది గంగి.

"ఓరు సెప్పారే పిచ్చి మాలోకవా! సినబాబే సీమనుండి తెల్లిగాము ఇచ్చినారే."

"తెల్లిగాము అంటే ఏటి మావా?"

"నీకు తెల్దులేదే" అన్నంతింటంలో లీనమయిపోయాడు కొండడు.

"మావా సినబాబుగార్ని నువ్వు సూశావా?"

"అదేటేఅట్టడుగుతావు నిన్నవ్వుచేల నుంచి నే నీడనే వున్నాగా. ఏ మాట కామాటేనే గంగీ నేనంటే సినబాబుకు మా యిదిలేదే. నీకు తెల్దుగాని గంగీ, సినబాబు ఈడ వున్నప్పుడు ఒకనాడే మయిందంటే "ఒరే కొండా ఈయాల మనగిత్తల్ని బండికట్టరా అట్టా సికారుకు పోదాం" అన్నాడు, సరే గందా అని పెద్దఎద్దుల బండిట్టాను. అజ్జూసి ఆయన అగ్గయి పోనాడే. "కొత్త రోడెల్ని కడితే గాని నసేమిరా అన్నారు. ఆటితప్ప గొయ్యా అయ్యసలే పొగరు బోతు య్యాయె. నన్నే పడమాకినయి. ఆట్టి కడితే సినబాబు నేడపడనూరుత యెయ్యా నని పెద్దెద్దులు కట్టినాను. "సత్తె ఒప్పుకోను గిత్తల బండికట్టమని నాపాలాలతోడెళ్లినను కో, సరే గందాలని కోడెల్ని గట్టినాను. "ఒరే కొండా తోట్లోంచి నువ్వు దిగు నే తోల్తా" అని నన్నాడ్నే వదిలేసి పగ్గాలు పట్టినను. ఆటెమ్మ సిగతరగ ఆయ్యేంచేసి అయ్యను కున్నావూ! గేలాపు లంకిచ్చుకున్నాయి. సినబాబు నేడ పడనూరుత యెయ్యనని నేనుకూడ బండెంట పురికినా. ఎంతురికినా అంది సత్తేనా. పురికి పురికి గసబుట్టి బావ నయ్య సేనుకాడ తుమ్మకింద కూలబడ్డా...."

'బావనయ్య ఓరు మావా?'కొండడు పృచ్ఛానికి అడ్డువుల్లేసింది గంగి.

"అదేనే మన పూజారిగారి బావమర్దిగారిహె." చిరాగ్గా మొహం పెట్టి యిసుగ్గా అన్నాడు కొండడు.

కంచంలో చేయి కడుక్కుని పైపంచతో మూతి తుడుచుకుంటూ దొడ్లో గంగి నిద్దంచేసిన మంచంమీద కూర్చుని మెల్లిగా బొడ్లోనుండి పొగాకాకుడ తీసి సుట్టసుట్టి ముట్టించాడు కొండడు. కొండడి మనసులో సినబాబు నెప్పుడు మాద్దామా అనే ఆత్రుత ఎక్కువ సాగింది. ఆకాశంలో నిండు వున్నమి చంద్రుడువండువెన్నెల ఒలికిస్తున్నాడు. చుట్ట దమ్ము గట్టిగాలాగి మెల్లిగా పొగ విడిచాడు కొండడు. వాడిహృదయంలో ఏదో తెలియని ఆనందం పొంగి పొరలి గతమంతా లీలగా జ్ఞాపకం రాసాగింది.

"తనకు ఊహ వచ్చినకాడినుండి రామవయ్యగోరింటోళే పెరిగిండు. తను పుట్టిన నెలరోజులకి తల్లి సచ్చిపోయింది తనతండ్రి మళ్ళీ మనువుచేసుకోలేదు. అయ్య పగలల్లా తనకంటికి కనపడే వాడుకాదు. పొలంపని పూర్తిచేసుకొనిరాత్రేళకిగొడ్డగోట్టంలో వున్న పూరిగుడిశెకు నేరుకున్నాడు. పగలల్లా తను సినబాబుతో కలిసి మెలిసి తిరిగేవాడు. సాయంకాలం సినబాబూ తనూ కాల్వలో ఈతకొట్టేవోళ్ళు తిరిగి ఇంటికివచ్చేటప్పుడుసినబాబుతనకుఎన్నో కాయాలుపెట్టి ఒరే కొండా అమ్మకు సెప్పనని ఒట్టెయ్యి" అని ఒట్టేపించుకునే వాడు. తర్వాత కొన్నాళ్ళకు సినబాబు ఇస్కూల్లో సేరాడు. తను కూడా అయ్యని ఇస్కూల్లో చేరిపించమని అడిగిండు కాని అయ్య ఒప్పుకోకుండా"ఒరే కొండా మనకు సదువులేటికిరా ఏదో ఒక మారాజుకాడ కట్టం సేసుకుంటే పొట్టెల్లిపోద్ది. అదీకాక మనకు సదుకుంటానికి డబ్బేదసుంది వత్తదిరా. అల్లంతోటి మారాజుబిడ్డలు సదుకుంటారు. అల్లతో మనకు పోటీ ఏటిరా?" అనేవోడు. అయిదంగా తన సదువాగిపోయింది. అదివారంనాడు సినబాబుకు సెలవు ఇచ్చేవోరు. ఆరోజు మామూలుగా ఈతకెళ్ళేవోళ్ళు.

మామూలు రోజుల్లో సినబాబుకు ఇస్కూలు వుండేది. అందుకని ఆటలకి, ఈతకి, వచ్చేవాడుకాదు. కాని ఒక్కోరోజు సినబాబు బడికి సెప్పి పుస్తకాలు తీసుకుని కాల్వగట్టుకి వచ్చేవోడు. తను అణ్ణే కాసుకొని వుండేవాడు. బడిగంట కొట్టేదాకా ఈతకొట్టి జాయిలాలు తింటూ, ఆయిగా గడిపేవాళ్లు. అలా కొన్ని సంవత్సరాలు గడిచిపోయినాయి. సినబాబు పెద్దకళాసులన్ని సదవేసిండు. ఒకరోజు సినబాబు తన్ను పిలిచి "ఒరే కొండా ఈడ సదువై పోయింది. సీమకు పోవాలి" అని సెప్పిండు. ఆరోజు తనెంతో యిదయిపోయాడు. సినబాబును ఇడిశిపుండాలనే ఊహ లాంగనే తన మనసు ఏందోగా అయిపోయింది. అప్పటికే అయ్య సచ్చిపోయిండు. అది జ్ఞానంలో తను కట్టం సేస్తున్నాడు. ఆకరికి అనుకున్నరోజు రానేవచ్చింది. ఆ సాయంకాలమే బండిలో తను సినబాబు సెక్కించుకుని సేళనుకాడికి పోయిండి. బండిపోతుంటేళ తను 'సినబాబుగార్ని "బాబూ మళ్లీ ఎప్పుడొత్తారేటి?" అని అడిగిండు. దానికి సినబాబు "నాలు గయిదేళ్ళు పడుతుందిరా కొండా అందాక నిన్నిడిశి వుండాలంటే ఏటోగా వుంది" అన్నాడు.

సేళనుకాడ బండిదిగి సినబాబు తన చేతితో రెండురూపాయలు పెట్టడమూ తను "ఇదేటి సినబాబూ" అనడమూ, సినబాబు "వర్వాలేదులే, వుగా కొన్కునుక్కో అనటమూ, బండి కదిలే టప్పుడు, తను కన్నీళ్ళుపెట్టుకోటమూ, "తొందరగానే వత్తాలే, పిడవకు" అని సెప్పటమూ, కొండడికి లీలగా గాపాలు వచ్చాయి. సినబాబు సీమకుపోయి బాబుకు ఎంత పేమో!" అన్నాడు తను తెచ్చిన వస్తువులు అమె ముందు పెడుతూ.

"మావా ఈగుడ్డ కాడియ్యి!" అంది గంగి వాటిని పరిశీలిస్తూ.

"మనకెనే ఎత్రిదానా చినబాబుగారు ఇచ్చినారు" గర్వంగా అన్నాడు కొండడు.

గంగి ఆశ్చర్యంతో గుడ్లువ్వగించి నిలబడిపోయింది. ఎత్రిది దీనికేం తెలుసు మూసేగితం అనుకున్నాడు మనసులో కొండడు.

"ఒరే కొండా" చినబాబు లోపలకు ప్రవేశిస్తూ పిలిచాడు.

"రండి బాబూ రండి" కొండడు సంతోషంగా మంచం చూపెడుతూ ఆహ్వానించాడు.

చినబాబు మంచంమీద కూర్చొని గంగిని చూస్తూ,

"ఇదేనా నీ పెళ్ళాం" అన్నాడు కొండడితో. గంగి సిగ్గుతో తల వాల్చుకుంది.

"ఏమే గంగి మావాడ్ని జాగ్రత్తగా చూసుకో అసలే అమాయకుడు" అన్నాడు చినబాబు.

ఆ మాటలకు గంగి కొండడు, పడిపోయారు. తర్వాత కాసేపు అవే మాటలు మాట్లాడుకున్నారు.

"ఒరే కొండా తోటకుపోదాంరా" అంటూ చినబాబు లేచినిల్చునా గంగి చినబాబును రెప్పలార్చకుండా చూస్తుంది.

"పిచ్చిముండ మరి మా[illegible] [illegible]బాబు[illegible] [illegible]లో [illegible] కున్నాడు కొండడు.

అలా నారంరోజులు [illegible] కొండడు బాబుతో సంతోషంగా గడిపాడు. బాబు కొండడికి అ[illegible]నేక బహుమతు[illegible]చ్చాడు, పట్నం క[illegible]యల్లు చెప్పాడు. ఒకవాడు

"కొండా నే[illegible]చ్చిన గుడ్డలేవిరా? [illegible]

(మిగతా 8వ పేజీలో)

నేమలూరి

గంగిని మనువాడతావా?" అన్నారు.

ఆ మాటకు తనెంతో సిగ్గుపడిపోయిండు. అజ్జూసి పెదబాబుగారు

"అదేందిరా ఎదవా మగ సన్నాసికి సిగ్గేంటిరా?" అన్నారు. తను సేసుకుంటానని తలూగించిండు. తర్వాత తనకు గంగితో పెళ్ళయిపోయింది ....

పూర్వపు సంఘటనలన్నీ కొండడ్ని పరవశుణ్ణి చేశాయి ఎప్పుడు నిద్రపట్టిందో వాడికే తెలియదు.....

* * *

"మావాలేదెహె ఇంతనిద్రేటి. పనారికట్టుకుని చేళను కాడికి పోవాలంటివే? అంటూ గంగి కొండడిపిపుమీద చెయ్యి తడుతూ లేపింది. కొండడు బద్ధకంగా కళ్ళు తెరిచాడు, అప్పుడప్పుడే వెలుగు వస్తూవుంది.

"అరె! ఆ యినయం మరిచిపోనావే అంటూ కొండడు గబగబా లేచి కొట్టంలోకి పరుగుతీశాడు.

"ఏరా కొండా! ఇంకా తయారు కాలా?" రాఘవయ్యగారు కొట్టంలోకి వస్తూ అడిగారు.

"అయిపోనాది బాబూ ? దా - - ఎహె - - అశినీ ఎద్దును పగల గొయ్యా అంటూ కొండడు ఎద్దులను కాడికిందకు తోలి పట్టామెళ్ళో తగిలించాడు. బండిలో వున్న చిరుధాన్యాలను మరొకసారి పరరించి గాట్లో కూచున్నాడు.

"ఇక తొందర గా ఇయలుదేరు" రాఘవయ్యగారు నిష్కర్షించారు.

"చల్ - ఎహె - వప్పప్పవ్" అంటూ గిత్తల్ని ముందుకు తోలాడు కొండడు. వాడి మనసులో పురకలు వేసే సంతోషంలా, బండి కూడా అరగంటలో స్టేషన్ చేరింది. బండిని ఆపి కిందికి దిగాడు కొండడు. తలకు మఫ్లర్ చుట్టుకొని స్టేషన్ గేటు బయట నుంచుని తన కేసే చూస్తున్న సేవకుడ్ని చూచి "సినబాబూ" అంటూ కొండడు అతని దగ్గరకు చేరాడు.

"బాగున్నావా కొండా?" అతడు పరామర్శ చేశాడు. ఆనందోత్సాహంలో ఏం సమాధానం చెప్పాలో కూడా తోచక కొండడు మౌనంగా తల వూపాడు.

"పెద్దోరై పోతున్నారు బాబూ" అంటూ కొండడు పెట్టె, బెడ్డింగు తీసుకుని బండి దేసి నడిచాడు.

"నువు మాత్రం అవలేదూ?" అతన్ననుసరిస్తూ అన్నాడు చినబాబు.

"ఎన్నాళ్లుంటారు బాబూ ?" చిరునవ్వుతో అడిగాడు కొండడు.

"రెండు నెలలుంటారా" సమాధానిచ్చాడు చినబాబు.

"నాకు తెలియక అడుగుతా అయితే మీరిప్పుడేటి చదివేరి?"

'డాక్టరు పరీక్షలు రాసొచ్చానురా.'

"ఓహో"అంటూ కొండడు ఎద్దులను ముందుకు తోలాడు.

"ఏంరా కొండా పెళ్ళిచేసుకున్నావంటగా?"

కొండడు సిగ్గుతో సమాధానం చెప్పలేకపోయాడు.

"పేరేమిట్రా?"

"గంగి బాబూ"

"బాగుంటుందా?"

"పదో బాగుంటది లెండి. గంతకుతగ్గ లొంత."

"మాటలు బాగా నేర్చావురా?"

"మీరు నేరవలేదేమిటి"

ఇద్దరూ నవ్వుకున్నారు.

"ఒరె కొండా నీ కోసం ఏంతెచ్చానో తెలుసా?"

"ఏంతెచ్చారు బాబూ?"

"చెపుతాను ఆగు! ఇవి చర్నాకోలకుచ్చులు, ఇదేమో నీకు బట్టలు,ఇదేమో పుట్టలు" అంటూ అన్నీ అందించాడు చినబాబు.

కొండడు సంతోషంతో ఉక్కిరిబిక్కిరయిపోయాడు.

"తమరు నల్లగా వుండాలి" సంతోషంగా అన్నాడు. బండి ఇంటిముందాగింది. చినబాబు లోపలికు నడిచాడు కొండడు. పెట్టె, బెడ్డింగులలో ఆయన్ను అనుసరించాడు.

* * *

"గంగి చూశావంటే నేనంటే చిన్నవయ్యాయి. చినబాబు నీమకుపోయి బాబుకు ఎంత పేమో!" అన్నాడు

నవచిత్రమండలం శేషాలు

(4వ పేజీ తరువాయి)

నుండి వస్తోంది? కమెడెట్‌స్కీ సిద్ధాంతం ప్రకారం సూపర్ నోవ్ లలో మండే పెద్ద పదార్థాలనుంచే అది ఉత్పత్తి అవుతోంది.

తారల పరిణామ సిద్ధాంతం క్రమం, రేడియేషన్ ద్వారా కొంతశక్తి కోల్పోయి తారక్రమంగా ముడుచుకుపోతుంది. మొదట్లో ఆ తారలోనిపదార్థం ఎక్కువగా వుండి వుంటే, ముడుచుకుపోయినప్పుడు, తారగా ఎక్కువ ఒత్తిడికి అప్పుడది తప్పనిపరిస్థితిలోనిట్టి మారుతూ దారితీస్తుంది. వాటిలోఒకటే, ఈ [illegible]వులు, యాంటీరేణువులు ఏర్పడడం ఆ ఒత్తిడిలో తారలోని శక్తి అంతా ఖర్చు అయిపోతే చివరికి ఎపిప్లాస్మా తయారవుతుంది. ఇది ఎక్కువగా ఏర్పడవచ్చుకూడా,

అటువంటి తారలలోని భౌతిక పరిస్థితులు, ఎపిప్లాస్మా నిలకడగా వుండడానికి అనుకూలంగా వున్నాకూడ, రేణువులు, యాంటీరేణువులు కలినివున్నకొద్దువుతగినంతశాలం నిలకడగా ఉండలేకపోవచ్చు. ఏఒకచిన్నఘర్షణ జరిగినా చాలు. ఒత్తిడి మరింత ఎక్కువై కొంతకాలానికి ఆ తార భగ్నవ మండవచ్చు అప్పుడు బ్రహ్మాండమైన శక్తి విడుల అవుతుంది. కంటికి కనబడని ఎలెక్ట్రో మాగ్నెటిక్ రేడియేషన్ శక్తి విడిపోవడం జరుగుతుంది.

ఖగోళ పరిశీలనలు ఈ సిద్ధాంతంతో ఏకీభవిస్తున్నాయి. కొన్నిమండే తారల నుంచి ఎక్కువ శక్తి విడుదల అవుతూ వున్నట్లు, దాని నుండి వచ్చే కాంతి చాలా తక్కువగా వున్నట్లు గమనించబడింది.

మండే తార విసర్జించే పదార్థంలో ఎపిప్లాస్మా చాలా వుండి వుండాలి. ప్రేలుడు సంభవించిన తరువాత తార యొక్క పై పెరడు బాగా పాగి ముక్కలై పోతుందని అందరికీ తెలిసినదే. అది ప్రేలుడు సంభవించినప్పుడు బయలు పడ్డ ఎపిప్లాస్మాలోవచ్చే మార్పుమూలంగానే కావచ్చు, దానిలో కొంతశక్తి విడుదల అవుతూవుంటుంది. ఇటీవల మండిన తారల పరిదాపుల్లో తీవ్రమైన అల్ట్రా వైలెట్ రేడియేషన్ ఉద్భవమవ